జీవన్ రెడ్డికి సుప్రీంకోర్టులో ఊరట..




PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 137 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- గురువారం 15 మే 2025


# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు



- ☛గత పాలకుల తప్పిదాలతో తీరని నష్టం
- ☛తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వామ్యులు కండి
- ☛జలసౌధలో ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేసిన రేవంత్

**హైదరాబాద్,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** గత పాలకుల తప్పిదాల వలన ప్రాజెక్టులు పేకమేడల్లా కూలుతున్నాయని, ఏ ప్రాజెక్టు ఎప్పుడు కూలుతుందో అర్థం కాని పరిస్థితి ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కానీ కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు ఇప్పటికీ చెక్కు చెదరడం లేదని తెలిపారు. నీళ్లకోసం ఎంత పరితపించామో తెలుసని.. తెలంగాణ ప్రజల అతి పెద్ద సెంటిమెంట్ నీళ్లేనని, యుద్ధ ప్రాతిపదికన ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి ప్రతి ఎకరాకు నీళ్లందిస్తామని చెప్పారు. జలసౌధలో ఏర్పాటు- చేసిన కొలువుల జాతర కార్యక్రమంలో పాల్గొన్న సీఎం.. 400 మంది ఇంజనీర్లకు నియామక పత్రాల అందజేశారు. ఈ, జేటీవో పోస్టులకు ఎంపికైన వారికి సీఎం చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఉద్యోగాలు సంపాదించిన అందరికీ అభినందనలు తెలిపిన సీఎం.. ఈ ఉద్యోగాలు నెల నెలా జీతాలు తీసుకునే ఉద్యోగాలు కావని అన్నారు. ఎంపికైన ఉద్యోగులు తెలంగాణ పునర్నిర్మాణంలో

వివరాలు 2లో



# సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి

**న్యూఢిల్లీ,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయి ఇవాళ 52వ భారత ప్రధాన న్యాయమూర్తిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ఇవాళ ప్రమాణ స్వీకారం చేయించారు. రాష్ట్రపతి భవన్‌లో జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ప్రధాని మోదీ, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌కర్, మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్‌కోవింద్ పాల్గొన్నారు. సీజేఐగా బాధ్యతలు స్వీకరించిన తొలి బుద్దిస్టు, రెండో దళిత వ్యక్తిగా ఆయన రికార్డుకెక్కారు. మహారాష్ట్రలోని అమరావతిలో

వివరాలు 2లో

# నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

- ☛12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు
- ☛పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి
- ☛రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- ☛హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సిఎం రేవంత్
- ☛సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం
- ☛హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు




**కాళేశ్వరం,14(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాలకు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు. ప్రధానంగా ఈ కాలేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ

వివరాలు 2లో

# సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

చర్చలకు సిద్ధమని భారత ప్రభుత్వానికి పాక్ లేఖ



**న్యూఢిల్లీ,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):**సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో ఇదివరకు దూకుడుగా వ్యవహరించిన పాకిస్థాన్ వైఖరిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. ఒప్పందాన్ని నిలిపివేస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను గ్రహించిన ఆ దేశం, ఈ అంశంపై తన నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని భారత్‌ను అభ్యర్థించింది. సింధూ జలాల విషయంలో తగ్గేది లేదని భారత్ పదేపదే తేల్చి చెప్పడంతో పాకిస్థాన్ తానే వెనక్కి తగ్గింది. ఈ మేరకు భారత ప్రభుత్వానికి లేఖ రాసింది. సింధూ నదీ జలాలను భారత్ నిలిపివేస్తే తమ దేశంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేస్తూ పాకిస్థాన్ జలవనరుల మంత్రిత్వ శాఖ, భారత జలశక్తి మంత్రిత్వ శాఖకు ఒక లేఖ రాసినట్లు సమాచారం. ఈ సున్నితమైన అంశంపై చర్చలు జరిపేందుకు

వివరాలు 2లో

# ఇళ్ల పేరిట పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు:భట్టి విక్రమార్క



**మధిర,14(పిసిడబ్ల్యూ న్యూస్):** గత పాల కులు పదేళ్లపాటు ఇళ్ల పేరిట ప్రజలను మోసం చేశారని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపిం చారు. ఖమ్మం జిల్లా, మధిర నియోజకవర్గం, ఎర్రుపాలెం మండల కేంద్రంలో బుధవారం 50 పడకల

వివరాలు 2లో

# రాష్ట్రపతితో ఆర్మీ ఉన్నతాధికారులు భేటీ



**న్యూఢిల్లీ,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ తోపాటు త్రివిధ దళాల అధిపతులు సమావేశమయ్యారు. బుధవారం రాష్ట్రపతి భవన్ లో ద్రౌపది ముర్మును కలిసి, పహల్గామ్ ఉగ్రవాద దాడికి ప్రతీకారంగా నిర్వహించిన ఆపరేషన్ సిందూర్ గురించి వివరించారు.ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో ఆర్మీ ఉన్నతాధికారులతో ముర్ము సమావేశమైన ఫోటోలను రాష్ట్రపతి వర్గాలు సోషల్ మీడియాలో షేర్ చేశారు. “డిఫెన్స్ స్టాఫ్ చీఫ్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ స్టాఫ్ చీఫ్ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎ.పి. సింగ్, నావికాదళ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె. త్రిపాఠి, రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి ఆపరేషన్

వివరాలు 2లో



# లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

- కేంద్ర ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూటి ప్రశ్న

**న్యూఢిల్లీ,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ఇండియన్ ఆర్మీలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ (లీగల్) బ్రాంచీ పోస్టుల్లో మహిళా అధికారులు తక్కువగా ఉండటంపై సుప్రీంకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఆ పోస్టులకు స్త్రీ-పురుష నిష్పత్తి వర్తించదని నిబంధన ఉన్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం దీనిని ఎందుకు అనుసరించడం లేదని అడిగింది.

వివరాలు 2లో

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

☛రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా? ☛మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర?పు చర్య ☛నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి?? ☛బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు ☛మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? ☛200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు ☛కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు



**హైదరాబాద్,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):**మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా

వివరాలు 2లో

# వరంగల్‌లో అందాల అతివల సందడి

- ☛సంప్రదాయ చీరకట్టులో బతుకమ్మ ఆడిన మగువలు
- ☛వరంగల్‌లో చారిత్రక కట్టడాల సందర్శన



**వరంగల్,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** మిస్ వరల్డ్ కంటె స్టంట్లు- వరంగల్‌లో సందడి చేశారు. వివిధ దేశాలకు చెందిన సుందరాంగులు బుధవారం వరంగల్ చేరుకున్నారు. బుధవారం సాయంత్రం వరంగల్ చేరుకున్న వీరికి అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. వరంగల్ హరిత హోటల్‌లో బస చేసిన వీరు, సంప్రదాయ చీరకట్టులో హోటల్ ముందు బతుకమ్మ.. బతుకమ్మ ఉయ్యాలో..బంగారు బతుకమ్మ ఉయ్యాలో..అని పాటలుపాడు తూ బతుకమ్మ ఆడారు. ప్రపంచ సుందరీ మణుల రాకతో వరంగల్‌లో కోలాహలం మొదలైంది. హరిత హోటల్ దగ్గర అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. హనుమకొండ

వివరాలు 2లో

# సీజేఐగా ప్రమాణ స్వీకారం చేసిన జస్టిస్ బీఆర్ గవాయి

(మొదటి పేజీ తరువాయి)

1960, నవంబర్ 24వ తేదీన ఆయన జన్మించారు. అంబేద్కర్ సూత్రాలను అవలంబించిన కుటుంబంలో ఆయన జన్మించారు. జస్టిస్ బీఆర్ గవాయి తండ్రి ఆర్ఎస్ గవాయి. ఆయన రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియాలో ప్రముఖ నేత. బీహార్, సిక్కిం, కేరళ రాష్ట్రాలకు గవర్నర్గా చేశారు.మంగళవారం సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా పదవీ విరమణ చేశారు. 2019 మే 24న సుప్రీంకోర్టుకు పదోన్నతిపై వచ్చిన జస్టిస్ గవాయ్ సీజేఐగా ఆరు నెలలకుపైగా కొనసాగుతారు. 2025 నవంబర్ 23న సీజేఐగా ఆయన పదవీ విరమణ చేస్తారు. జస్టిస్ కేజీ బాలకృష్ణన్ తర్వాత సీజేఐగా బాధ్యతలు చేపట్టనున్న రెండో దళిత న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ కావడం విశేషం.

# సింధూ జలాల ఒప్పందంపై పునఃపరిశీలించండి

(మొదటి పేజీ తరువాయి)

పాకిస్థాన్ సిద్ధంగా ఉందని ఆ లేఖలో పేర్కొంది. నిబంధనల ప్రకారం, ఈ లేఖను భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ కు పంపినట్లు తెలుస్తోంది. అయితే, భారత్ తన వైఖరిని స్పష్టం చేసింది. "రక్తం, నీరు రెండూ ఏకకాలంలో ప్రవహించలేవు" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గతంలోనే తేల్చిచెప్పారు. పాకిస్థాన్తో చర్చలు జరిగితే అవి కేవలం ఉగ్రవాదం నిర్మూలన, పీవోకేకు సంబంధించిన అంశాలపైనే ఉంటాయని స్పష్టం చేశారు. సింధూ జలాల ఒప్పందం విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని భారత ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది.

# రాష్ట్రపతితో ఆర్మీ ఉన్నతాధికారులు భేటీ

(మొదటి పేజీ తరువాయి)

సిందూర్ గురించి వివరించారు. ఉగ్రవాదంపై భారత్ ప్రతిస్పం దనను అద్భుతమైన విజయంగా మార్చిన సాయుధ దళాల శౌర్య ం, అంకితభావాన్ని రాష్ట్రపతి ప్రశంసించారు" అని పేర్కొన్నారు.

# వరంగల్లో అందాల అతివల సందడి

(మొదటి పేజీ తరువాయి)

వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే వారికి స్వాగతం పలికారు.అనంతరం 22 మంది సుందరీమణులు వేయిస్తంభాల గుడి, ఖిలా వరంగల్ ను సందర్శించారు. ఆ తర్వాత ములుగు జిల్లా రామప్పకు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు వారికి ఆత్మీయ స్వాగతం పలికారు. రామప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

# సమాచార కమిషనర్ల ప్రమాణం

### - అభినందించిన సిఎం రేవంత్ రెడ్డి


**హైదరాబాద్,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కొత్తగా నియమితులైన రాష్ట్ర సమాచార కమిషనర్లు బుధవారం ప్రమాణం చేశారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ము ఖ్య అతిథిగా హాజరయ్యారు. కమిషనర్లుగా బోరెడ్డి అయో ధ్యరె డ్డి, పీవీ శ్రీనివాసరావు, మొహ్సినా పర్వీన్, దేశాల భూపాల్ ప్ర మాణస్వీకారం చేసారు. వీరిని సిఎం అభినందించారు.

# సిఎంను కలిసిన సందీప్ సుల్తానియా

**హైదరాబాద్,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ఫైనాన్స్ సెక్రటరీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా సచివాలయంలో ముఖ్యమంత్రిని సందీప్ సుల్తానియా మర్యాదపూర్వకంగా కలిసారు. వివిధ హోదాల్లో పనిచేసిన సందీప్ అపార అనుభం గడించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి గడ్డుగా ఉన్న సందర్భంగా ఆయన ఫైనాన్స్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ ఆయనకు అభినందనలు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఇద్దరు అన్నదమ్ములు మృతి

**ఆర్మూర్,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** నిజామాబాద్ జిల్లా,



ఆర్మూర్ మండలం, చేపూర్ గ్రామ జాతీయ 63వ రహదారి మూలమలుపు వద్ద డిసిఎం వ్యాన్, బైక్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు అన్నదమ్ములు మరణించారు. ఈ ప్రమాదంలో ఆర్మూర్ పట్టణ దోబీగల్లీకి చెందిన కొండూరు అర్జున్ (21) ఘటన స్థలంలో మృతి చెందాడు. కొండూరు నరేంద్ర (19) తీవ్ర గాయాలతో కొనఊపిరితో ఉండగా అంబులెన్స్ ద్వారా హాస్పిటల్కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. జగిత్యాల జిల్లా, మెట్పల్లి మండలం, పెద్దపురంలో తమ మేనత్త ఇంట్లో శుభకార్యానికి మూడురోజుల క్రితం వెళ్లారు. శుభకార్యం ముగించుకుని బుధవారం స్వగ్రామం తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది.

# పేకమేడల్లా కూలుతున్న ప్రాజెక్టులు

(మొదటి పేజీ తరువాయి)

భాగస్వా మ్యులు కావాలని పిలుపునిచ్చారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చినవారేనని, రైతులను ఆత్మ గౌరవంతో బతికేలా చూస్తున్నామని చెప్పారు. చిత్తశుద్ధితో పని చేసి తెలంగాణ పునర్నిర్మాణంలో కీలక భాగస్వామ్యం కావా లని సూచించారు. అలాగే ప్రాజెక్టుల నాణ్యత విషయంలో ఇంజి నీర్లు ఎవరి ఒత్తిళ్లకు లొంగవద్దని సీఎం రేవంత్రెడ్డి సూచించారు. ప్రాజెక్టుల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రాష్ట్రానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇచ్చింది. స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలోనే ఏపీలో భారీ ప్రాజెక్టులకు నెహ్రూ శంకుస్థాపన చేశారు. నెహ్రూ శంకుస్థాపన చేసిన నాగార్జునసాగర్, శ్రీశైలంతోనే మనకు నీళ్లు అందుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం 50, 60 ఏళ్ల క్రితం నిర్మిం చిన ప్రాజెక్టులే ఈనాటికి మనకు నీళ్లు ఇస్తున్నాయి. నాగార్జున సాగర్, శ్రీరామ్సాగర్ ఎన్నో వరదలు, ఉపద్రవాలను తట్టు-కుని నిలబడ్డాయి. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టిన కాళేశ్వరం మాత్రం మూడేళ్లలోనే కూలింది. కట్టిన మూడేళ్లలోనే కూలిన ప్రాజెక్టు ప్రపంచంలో మరెక్కడా లేదు. రూ.లక్ష కోట్లతో కట్టిన కాళేశ్వరంతో అదనంగా వెయ్యి ఎకరాలకు కూడా నీరు అందలేదు. కనీసం మట్టి పరీక్షలు కూడా చేయకుండా ప్రాజెక్టు నిర్మించిన ఘనత మాజీ సీఎం కేసీఆర్దని సీఎం రేవంత్రెడ్డి విమర్శించారు. ఎస్ఎల్బీసీ, సీతారామ, దేవాదుల, నెట్టెంపాడు, సమ్మక్క సారక్క ప్రాజెక్టులను మొదటి ప్రాధాన్యతగా తీసుకుని పూర్తి చేస్తామన్నారు. గ్రూప్-1 నియామకాలు అడ్డుకోవడం వెనుక ఉన్న రాజకీయ నాయకులు ఎవరో ప్రజలకు తెలుసన్నారు. త్వరలోనే గ్రూప్స్ నియామకాలు పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు..

(మొదటి పేజీ తరువాయి)

వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతు ంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరా లకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిం ది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టిం ది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభు త్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారుపుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్టం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక RTC బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటమా!?

(మొదటి పేజీ తరువాయి)

ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# లీగల్ పోస్టులను మహిళలకు ఎందుకు ఇవ్వడం లేదు?

(మొదటి పేజీ తరువాయి)

రఫేల్ లాంటి అత్యాధునిక యుద్ధ విమానాలనే అమ్మాయిలు నడుపుతున్నప్పుడు, మరి వారికి లీగల్ పోస్టులను ఎందుకు ఇవ్వడం లేదని కేంద్రాన్ని సూటిగా ప్రశ్నించింది.భారత సైన్యంలోని జడ్జి అడ్వొకేట్ జనరల్ లీగల్ పోస్టుల కోసం ఇటీవల నిర్వహించిన పరీక్షల్లో అష్నూర్ కౌర్, ఆస్థ త్యాగి అనే ఇద్దరు మహిళా అధికారులు వరుసగా 4, 5వ ర్యాంకులు సాధించారు. అయినప్పటికీ వారిని విధుల్లోకి తీసుకోలేదు. దీనితో వాళ్లిద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. పురుష అభ్యర్థులకన్నా తమకు మెరిట్ ఎక్కువగా ఉన్నా, మహిళల కోటాల్లో ఖాళీలు లేవంటూ తమను ఎంపిక చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే మొత్తం 6 పోస్టులు మాత్రమే ఉన్నాయని, అందులో మహిళలకు 3 పోస్టులు మాత్రమే కేటాయించామని, అందుకే మెరిట్ ఉన్నప్పటికీ తమను ఎంపిక చేయలేదని ఉన్నతాధికారులు చెప్పారని వారిద్దరూ అన్నారు.వీరి పిటిషన్పై జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్? మన్మోహన్?లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "భారత వాయుసేనలో మహిళలు రఫేల్ యుద్ధ విమానాలను నడిపేందుకు అనుమతి ఉన్నప్పుడు, ఇండియన్? ఆర్మీలోని లీగల్ బ్రాంచీల్లో పురుషుల కంటే మహిళలను ఎక్కువ సంఖ్యలో విధుల్లోకి తీసుకోవడంలో కష్టం ఏముంది? స్త్రీ-పురుష భేదంతో సంబంధం లేకుండా అవి తటస్థ పోస్టులను కేంద్రం చెబుతోంది. అలాంటప్పుడు మెరిట్ సాధించిన మహిళలకు ఎందుకు పోస్టులను కేటాయించడం లేదు? స్త్రీ-పురుష సమానత్వం అంటే మహిళలకు, పురుషులకు సమాన అవకాశాలు కల్పించడం కాదు. అబ్బాయిలైనా, అమ్మాయిలైనా అర్హత ఉంటే అవకాశం ఇవ్వడమే" అని సుప్రీంకోర్ట్ వ్యాఖ్యానించింది. అనంతరం దీనిపై తీర్పును రిజర్వ్ చేసింది.



# ఇళ్ల పేరిట పదేళ్లపాటు ప్రజలను మోసం చేశారు:భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

సామాజిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటింటికీ ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద చేసిన ఖర్చు వివరాలను లెక్కలతో సహా త్వరలో వెల్లడిస్తామని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన లబ్ధి వివరాలను తయారుచేసి వివరాలు కూడా వెల్లడిస్తామని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా, రాజీవ్ యువ వికాసం, సన్న బియ్యం ఇలా ప్రతి ఇంటికీ వేలల్లో రాష్ట్ర ప్రభుత్వం ఖర్చు చేసిందని ఆ వివరాలను పూర్తిగా త్వరలో బహిర్గతం చేస్తామని అన్నారు.ధనిక రాష్ట్రాన్ని చేతిలో పెడితే పదేళ్లు పాలించిన వారు రాష్ట్రాన్ని గాలికి వదిలేసి, 7 లక్షల కోట్ల అప్పులు చేసి వెళ్లిపోయారని మండిపడ్డారు.ఆదాయం లేకపోయినా, అప్పులకు వడ్డీలు చెల్లిస్తూ మొదటి ఏడాదిలోనే పెద్ద సంఖ్యలో ప్రజల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం ఐదేళ్ళలో రాష్ట్రంలో ఇల్లు లేని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇస్తామని అన్నారు. అటవీ హక్కు చట్టం ద్వారా పట్టా పొందిన రైతులందరికీ ఇందిరా గిరి జలవికాసం ద్వారా ఉచితంగా బోర్లు, పంప్ సెట్లు, సోలార్ విద్యుత్, పామాయిల్, అవకాడో మొక్కలు ఉచితంగా అందజేస్తామని అన్నారు. జూన్ 2న రాజీవ్ యువ వికాసం మంజూరు పత్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా 34 మంది కళ్యాణలక్ష్మి పథక లబ్ధిదారులకు రూ. 34,03,944 విలువ గల చెక్కుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,వైరా ఎంఎల్ఎ మాలోతు రాందాస్ నాయక్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, ట్రాన్స్కో ఎస్ఇ శ్రీనివాసాచారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతిబాయి, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, ఆర్డిఒ జి. నర్సింహారావు, డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గా ప్రసాద్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, పిఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, ఏడిఏ విజయ్ చందర్, తహశీల్దార్లు ఉషా శారద, పున్నం చందర్, ఎంపిడిఒలు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి నేత ప్రభాకర్వి మతిస్థిమితం లేని అసత్యపు మాటలు.....

### • యువజన కాంగ్రెస్ నాయకుడు మహమ్మద్ అజీమ్ వాఖ్య....



**కరీంనగర్ టౌన్, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ పార్టీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం కాబోతుందని బీజేపీ ఎన్ వివిఎస్ ప్రభాకర్ మాట్లాడటం మతి స్థిమితం లేని అసత్యపు ప్రచారంగా ప్రజలు బావిస్తున్నారని యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజీమ్ వాక్యానించారు. బుధవారం విలేకరులతో మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పాలన, చేస్తున్న అభివృద్ధిని ఓర్వలేక బీజేపి, బీఆర్ఎస్ నాయకులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. బీఆర్ఎస్ నేత కెటిఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తే బాల్ ను గోడకు విసిరినట్లేనని తిరిగి విసిరిన వారికే తగులుతుంది అన్నారు. ప్రజాపాలనలో అభివృద్ధి దిశగా సాగుతున్నా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అబాసూ పాలు చెయ్యాలని చూస్తే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్, బీజేపిలకు తగిన బుద్ధి చెప్పుతారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న పనులను కేటీఆర్ గ్రహించకుండా అధికార దాహంతో మాట్లాడుతున్నారనీ. 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద బ్యాంకులకు 21 వేల కోట్ల రూపాయలు బ్యాంకులలో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యలేదా అని ప్రశ్నిచారు. రాష్ట్ర లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినాక రైతుల కోసమే 55 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందన్నారు. రైతు భరోసా. ఆరోఎఫ్ఆర్ పట్టణ భూములకు కూడా రైతు భరోసా ఇవ్వాలని నిర్ణయం చెయ్యడం జరిగిందన్నారు. భూ భారతి ద్వారా అర్హులైన ప్రతి రైతు భూమి హక్కు పత్రాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తెలంగాణలో రైతుల కోసం రైతు మహోత్సవ నిర్మాణం వడ దెబ్బ కారణంగా ఎవరైనా చనిపోతే వారి కుటుంబానికి నాలుగు లక్షల రూపాయలు సాయం ప్రభుత్వం చేస్తుందన్నారు. రైతు కమిషన్ ఏర్పాటు రైతు కూలీలకు రైతు భరోస, సన్న వడ్లకు 500 బోనస్ గిరిజన రైతుల కోసం 12,500 కోట్ల ఇందిరా సోలార్ గిరి పథకం ఉచిత మోటార్. స్పీకర్లు పండ్లు మొక్కలు అన్నజేత చెంచు కుటుంబాలకు పదివేల ఇంద్రమ్మ ఇల్లు సమగ్ర అభివృద్ధితో గిరిజనులకు విశ్వాసం కలిగించే పనులను కనిపించడం లేదా అన్నారు. బీ జే పి, బీఆర్ఎస్ నాయకులు తమ వైఖరి మార్చుకోవాలన్నారు. అసత్యపు ప్రచారలతో అధికారం లోకి రావాలని పగటి కళలు మానుకోవాలన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కలలు సాకారం

- ఇందిరమ్మ రాజ్యంలోనే ఇందిరమ్మ ఇల్లు వచ్చాయి
- ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన శిలాఫలకం ఆవిష్కరణ

**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోని ఇందిరమ్మ రాజ్యంలోనే పేద ప్రజల కలలు సాకారం అవుతాయాని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు తెలిపారు. బుధవారం చిల్పూర్ మండలం గార్లగడ్డ తండా గ్రామంలో మార్చి 16న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసిన ఇందిరమ్మ ఇళ్ల శిలాఫలకాన్ని ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేద ప్రజల స్వంత ఇంటి కల సాకారం అవుతోందని అన్నారు. నియోజకవర్గంలో మండలానికి ఒక గ్రామం చొప్పున పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేసినట్లు అందులో భాగంగా చిల్పూర్ మండలంలో ప్రత్యేక ప్రేమతో గార్లగడ్డ తండా గ్రామాన్ని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు. అందుకే గ్రామంలోని అర్హులందరికీ కొత్త రేషన్ కార్డులు, ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యాయని వెల్లడించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు వాళ్ళు వెంటనే పనులు ప్రారంభించాలని, ఇప్పటికే



పనులు ప్రారంభించిన లబ్ధిదారులకు లక్ష రూపాయలు జమ అయ్యాయని తెలిపారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని 600అడుగులు మించకుండా కట్టుకోవాలని సూచించారు. అప్పుడే బిల్లులు తొందరగా వస్తాయని, 600అడుగుల పైన నిర్మాణం చేస్తే బిల్లు రాక ఇబ్బంది పడాల్సి వస్తుందని తెలిపారు. గార్లగడ్డ తండాకుమల్లన్న గండి వల్ల రెండు పంటలకు సాగు నీరు అందుతుంది తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాతనే గార్లగడ్డ తండాకు బీటి రోడ్డు మంజూరు అయిందని, ఇల్లు



వచ్చాయని, మల్లన్న గండి రిజర్వాయర్ వచ్చిందని, పాఠశాల, గుడి నిర్మాణం చేసుకున్నామని గుర్తు చేశారు. పని చేసే వారిని ఎన్నుకుంటే అభివృద్ధి జరుగుతుందని, తాగి తినే వారిని ఎన్నుకుంటే 15ఏళ్లలో ఎం అభివృద్ధి జరిగిందో మీరే చూశారని అన్నారు. గ్రామంలో త్రాగు నీటి సమస్యను వెంటనే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డీఈ, తహసీల్దార్, ఎంపిడివో, మహిళలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# చిల్పూర్ మండల కేంద్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి కృషి

- రాష్ట్రంలోనే అత్యధిక అభివృద్ధి నిధులు తీసుకువచ్చాను
- ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు
- వచ్చే 3ఏళ్లలో ప్రజలకు ప్రతీ హామీని నిలబెట్టుకుంటా
- అత్యధిక నిధులు తీసుకువచ్చి నియోజకవర్గ గౌరవం పెంచే విధంగా పని చేస్తా

**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** చిల్పూర్ మండల కేంద్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. చిల్పూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లిలో రూ. 30 లక్షల వ్యయంతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభిత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. సిసి రోడ్డు ప్రారంభోత్సవ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్రంలోనే ఏ







నియోజకవర్గానికి రానన్ని అభివృద్ధి నిధులు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి తీసుకువచ్చానని అన్నారు. అలాగే తీసుకువచ్చిన అభివృద్ధి నిధులను వేగంగా పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని తెలిపారు. కొత్తగా ఏర్పాటైన చిల్పూర్ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసే బాధ్యత నాదని హామీ ఇచ్చారు. మండల కేంద్రంలోనే మండల కార్యాలయాల నిర్మాణం చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటానని తెలిపారు. మల్లన్న గండి ఎత్తిపోతల పనులను పూర్తి చేసి వచ్చే జులై వరకు రెండు పంటలకు సాగు నీరు అందిస్తాని వెల్లడించారు. కొత్తపల్లిలో బుధవారం రూ. 30లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డును ప్రారంభించుకున్నామని, త్వరలోనే మరో రూ. 25లక్షల సిసి రోడ్డు పనులకు మంజూరు ఇస్తానని అలాగే స్మశాన వాటిక సిసి రోడ్డు పనులకు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ రాజ్యంలోనే పేదలకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయని అన్నారు. వచ్చే 3ఏళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతీ హామీని నెలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి అత్యధిక నిధులు తీసుకురావడంతో పాటు నియోజకవర్గ ప్రజల గౌరవం పెంచే విధంగా పని చేస్తానని స్పష్టం చేశారు. అందుకు కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల ఆశీర్వాదం, ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలో కొట్టుకుపోయిన వడ్లు..

- దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు







**ములుగు జిల్లా ,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం పలు గ్రామంలో అకాల వర్షానికి కొనుగోలు కేంద్రంలో కొట్టుకు పోయిన వడ్లుఅమ్మడానికి కొనుగోలు కేంద్రానికి తెచ్చిన వడ్లు, బస్తాలు వరదలో కొట్టుకుపోవడంతో దిక్కు స్థితిలో అన్నదాతలు సరైన సమయానికి ధాన్యం కొనుగోలు చేసుంటే ఈ నష్టం జరి గేది కాదని.. తమను ప్రభుత్వం ఆదుకోవాలని రైతన్నల ఆవేదన

# ఆర్థిక సహాయం చేసిన చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం



**గంగాధర, మే 14 (పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం కొడిమ్యాల మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన గుండు మల్లయ్య కు రెండు కళ్ళు లేకపోవడంతో మాజీ సహకారబ్యాంక్ ఛైర్మెన్ గుడి మల్లికార్జున్ రెడ్డి చొప్పదండి శాసన సభ్యులుమేడిపల్లి సత్యం దృష్టికి తీసుకుపోగా ఎమ్మెల్యే స్పందించి 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరి నారాయణ గౌడ్, తాజా మాజీ ఉపసర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు కోలాపురం రమేశ్, ముమ్మాడి స్వామి, కంచర్ల రవీందర్, మహంకాళి గంగరాజాం,తదితరులు పాల్గొన్నారు.

# పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా నామిండ్ల మనోజ్

- పార్టీలో యూత్ కాంగ్రెస్ నాయకులకు అధిక ప్రాధాన్యత ఇస్తా
- పార్టీ అభివృద్ధి కొరకు యువత నిస్వార్ధంగా కష్టపడాలి
- నియామక పత్రం అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు జక్కడి శివ చరణ్ రెడ్డి, జిల్లా ఇన్చార్జులు పడాల రాహుల్,అశ్విన్ రాథోడ్, ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షులు కేఆర్ దిలీప్ సూచనలతో పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం నియోజకవర్గ ఇన్చార్జిగా నియమితులైన నామిండ్ల మనోజ్ కు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి టీ–పీసీసీ అబ్జర్వర్ మాక్ష్ ద్ అహ్మద్ తో కలిసి నియామక పత్రాన్ని అందజేసి ఆశీర్వదించారు. అనంతరం ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీలో యువతే మంచి పదవులు పొందుతారని, యువత పార్టీ అభివృద్ధి కొరకు నిస్వార్ధంగా కష్టపడి పనిచేస్తే పార్టీలో బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని అన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేస్తూ అర్హులకు అందేలా చూసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య యూత్ కాంగ్రెస్ నాయకులు వారధిగా ఉండాలని అన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను, అమలు చేస్తున్న మంచి పథకాలను చూసి ఓర్వలేక ప్రజా ప్రభుత్వంపై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న తప్పుడు ప్రచారాలను యూత్ కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియా ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.అనంతరం ఇన్చార్జిగా నియమితులైన నామిండ్ల మనోజ్ మాట్లాడుతూ.. నాకు ఇంచార్జి రావడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షు నాయిని రాజేందర్ రెడ్డి,పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి,రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,జిల్లా ఇన్చార్జిలు పడాల రాహుల్,అశ్విన్ రాథోడ్,జిల్లా అధ్యక్షులు కె ఆర్ దిలీప్ రాజ్, పరకాల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



# సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడీ కార్డ్స్, ఇన్సూరెన్స్ పత్రాన్నీ అందజేసిన ఎమ్మెల్యే నాగరాజు





**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ సుబేదారి లోని ఎమ్మెల్యే నివాస క్యాంపు కార్యాలయం వరంగల్ పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జి నేహాల్ , వర్ధన్నపేట నియోజకవర్గ కో–ఆర్డినేటర్ పుట్ట తిరుపతి ఆధ్వర్యంలో వర్ధన్నపేట నియోజకవర్గ పరిధి లోని మండలాల కో–ఆర్డినేటర్లకు వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారికి ఐడి కార్డ్, ప్రమాదభీమా 3 లక్షల రూపాయల ఇన్సూరెన్స్ పత్రాన్నీ అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ.. సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని అలాగే ప్రతిపక్షాలు చేసే కుట్రలను, అబద్దాలను తిప్పికొడుతూ ప్రజలకు పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లేందుకు కృషి చేయాలని కో–ఆర్డినేటర్లకు పలు సలహాలు, సూచనలు చేశారు.

# పొన్నం అశోక్ గౌడ్‌కి కరీంనగర్ బార్ అసోసియేషన్ సన్మానం...

**కరీంనగర్,మే14(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ బుధవారం కరీంనగర్ బార్ సమావేశ హాల్ కు విచ్చేసిన సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ లింగంపల్లి నాగరాజు సాదరంగా ఆహ్వానించి అశోక్ గౌడ్ కు శాలువా కప్పి సన్మానించారు. అదేవిధంగా నూతనంగా ఎన్నికైన కరీంనగర్ అసోసియేషన్ అధ్యక్షుడు లింగంపల్లి నాగరాజుకు పొన్నం అశోక్ గౌడ్ శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ తను మొదట న్యాయవాది గా ప్రాక్టీస్ చేసిన బార్ కు చాల రోజుల తర్వాత రావడం, తన పాత మిత్రులను కలుసుకోవడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ లీగల్ సెల్ బాధ్యులు భూక్యా రజనీష్, ఆర్ దేవేందర్ రెడ్డి, కొత్త ప్రకాశ్, పంజాల కుమార స్వామి, సృజన్ కుమార్, సీనియర్ న్యాయవాదులు పిన్నింటి అశోక్, కూర శ్రీనివాస్ రెడ్డి, సిహెచ్ విక్రమ్ కుమార్, పెరుక రాజన్న, కె యాదగిరి, వేణు గోపాల్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



# రామప్ప ఆలయానికి చేరుకున్న ప్రపంచ సుందరిమణులు

- అపూర్వ ఘన స్వాగతం
- గుస్సాడీ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం



**ములుగు, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** ములుగు జిల్లా రామ పాలయానికి ప్రపంచ సుందరిమణులు చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర ఎస్పీ శబరిష జిల్లా అధికారులు టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరి మహిళలకు ఘన స్వాగతం పలికారు. గుస్సాడీ నృత్య ప్రదర్శన ఒగ్గుడోలు ప్రదర్శన ద్వారా కళాకారులు ఆత్మీయ స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోకి చేరుకున్న సుందరిమణులు ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప ఆలయాన్ని తిలకించి మంత్రముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు.

# కేటీఆర్‌ను కలిసిన పెంచికలపేట మాజీ సర్పంచ్ దుగ్యాని సమ్మయ్య



**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్ తో కలిసి పెంచికలపేట మాజీ సర్పంచ్ దుగ్యాల సమ్మయ్య ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన టిఆర్ఎస్ రజతోత్సవ సభ విజయానికి కృషి చేసినందుకు వారి ఇరువురిని అభినందించారు. వారి వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు, స్థానిక నేతలు తదితరులు ఉన్నారు.

# మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్‌కు స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య



**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):**వరంగల్ పర్యటనలో భాగంగా వేయిస్తంభాల ఆలయానికి చేరుకున్న మిస్‌వరల్డ్ పోటీదారులకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పుష్పగుచ్ఛం అందజేసి ఘనస్వాగతం పలికారు. అనంతరం 22 మందితో కూడిన సుందరీమణుల బృందం నగరంలోని వేయిస్తంభాల ఆలయ నిర్మాణం, శిల్ప వైభవాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, కూడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ సుందరిమణులను సాధరంగా ఆహ్వానించిన వరంగల్ సీపీ



**హనుమకొండ, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** మిస్ వరల్డ్ పోటీల సందర్భంగా హెరిటేజ్ టూర్ లో భాగంగా హన్మకొండ, వరంగల్ పర్యటనకై బుధవారం సాయంత్రం హరిత కాకతీయకు చేరుకున్న వివిధ దేశాలకు చెందిన సుందరిమణులను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ సాధరంగా ఆహ్వానించారు. స్వాగతం పలికిన కలెక్టర్ లుహరిత హెూటల్ వద్ద వివిధ దేశాలకు చెందిన సుందరి మనలకు హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు లావణ్య, డాక్టర్ సత్య శారద, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర అధికారులు స్వాగతం పలికారు.

# కురవిలో చెక్ పోస్ట్ ప్రారంభించిన మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య

**కురవి మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** వచ్చే నెల జూన్ 6 న బక్రీద్ పండగ సందర్భంగా అక్రమంగా పశువుల రవాణా జరగకుండా ఉండుటకు కురవిలోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద కురవి పోలీస్ వారి ఆధ్వర్యం లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమం లో కురవి ఎస్ఐ గండ్రాతి సతీష్, పిఎస్ఐ కృష్ణారెడ్డి, ఏఎస్ఐ వెంకన్న, హెచ్ సి జూనీమియా, కానిస్టేబుల్ లు కాశీరం, హరిబాబు పాల్గొన్నారు.



# అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం నూతన కమిటీకి శ్రీకారం



**హనుమకొండ, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** గత 2012లో ఏర్పాటు చేసిన అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం రద్దు పరుస్తూ..నూతన సంఘం ఏర్పాటు చేయుటకు బొడ్డు దేవయ్య అధ్యక్షతన నూతన కమిటీకి శ్రీకారం చుట్టినట్లు అరుంధతి మాదిగ కుల సంక్షేమ సంఘం చైర్మన్ బొడ్డు దేవయ్య తెలిపారు. బుధవారం కాజీపేట మీడియా పాయింట్ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన కమిటీకి శ్రీకారంలో భాగంగా అధ్యయన కమిటీ నియమించారు. ఇందులోచైర్మన్ గా బొడ్డు దేవయ్య కన్వీనర్స్ మేకల మల్లికార్జున్,రేణిగుంట్ల ఉమా మహేష్‌కో-కన్వీనర్ రామగిరి శ్రీనివాస్,నదునూరి కుమార్ స్వామికోశాధికారులు కొండ్ర తిరుపతి,కాంపెల్లి లక్ష్మణ్ ఈ కమిటీ వాళ్లు కాజీపేట అరుంధతి మాది కుల సంక్షేమ సంఘ సభ్యులందరికీ కలిసి మాట్లాడి సంఘం అభివృద్ధి కోసం తెలిపి ఒక ఆరు నెలల మాసంలో నూతన కమిటీని ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తారని, పాత కమిటీ లెక్కలు చూపించకుండా సంఘ కార్యక్రమాలు నిర్వహించకుండా అవకతవకలకు పాల్పడినందున ఆ సంఘమును రద్దు పరుస్తూ ఆ సంఘంలో ఉన్న మొత్తం కమిటీని బహిష్కరిస్తున్నట్లు బొడ్డు దేవయ్య తెలిపారు.

# సరస్వతి నది పుష్కరాలు- 2025 పోస్టర్ విడుదల చేసిన మంత్రి సురేఖ



**హనుమకొండ, మే 14(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలోని భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుండి 26-వరకు జరగనున్న సరస్వతి నది పుష్కరాలు కోసం తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ విడుదల చేశారు. ఈ సందర్భంగా పర్యవరణ పరిరక్షణ ఆవశ్యకతని సూచిస్తూ తెలంగాణ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారిక పోస్టర్ను మంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భం గా మాట్లాడుతూ.. నదులను పరిరక్షించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్లు (ఎస్ యు పి) నిషేదించడం, బట్టలు ఉతకడం, వ్యర్థాలను సరిగ్గా నిర్వహణ నీటి కాలుష్యం నుండి చర్మ వ్యాధులను నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచడం అవసరాన్ని నొక్కి చెప్పారు. ప్రజా రవాణాను ఉపయోగించడం వల్ల వాహన కాలుష్యం మరియు రద్దీ తగ్గుతుందని తెలిపారు.మనం సమిష్టి బాధ్యత తీసుకొని మన పర్యావరణాన్ని కాపాడుకోవడానికి పుష్కరాల పవిత్రతను కాపాడుకోవడానికి చేతులు కలపాలని మంత్రి కొండా సురేఖ అన్నారు.

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే నాయిని

- ఆపద కాలంలో అండగా నిలిచిన ఎమ్మెల్యే నాయిని కి కృతజ్ఞతలు తెలిపిన నహీయా ఫిర్దోస్ కుటుంబ సభ్యులు
- రూ. 700000 లక్షల ఎల్ఓసి అందజేసిన ఎమ్మెల్యే నాయిని



**హనుమకొండ, మే 14(పీసీడబ్ల్యూ న్యూస్):**వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి చెందిన మహమ్మద్ అన్వర్ హుస్సేన్ కుమార్తె మొహమ్మద్ నహీయా ఫిర్దోస్ కంటి సమస్యతో బాధపడుతున్న క్రమంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక చొరతో బాధిత కుటుంబానికి రూ. 7,00,000/-ల ఎల్ వో సి కాపీని అందజేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం నిరుపేదలకు వైద్య విషయంలో అన్ని విధాలుగా అండగా ఉంటుందని, స్థానిక శాసన సభ్యుడిగా నా దృష్టికి వచ్చిన అనారోగ్య సమస్యల పట్ల నా వంతు సహాయ సహకారం అందించే కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్బంగా బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే నాయిని కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేసి, తమ కృతజ్ఞత భావాన్ని చాటుకున్నారు.

# నిట్‌లో పీజీ అడ్మిషన్ల కౌన్సిలింగ్ - పోర్టల్స్ ప్రారంభం



**హనుమకొండ, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో, వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీను 2025-26 విద్యా సంవత్సరానికి పిజీ కోర్సుల కేంద్రీకృత ప్రవేశాలకు కౌన్సిలింగ్ నిర్వహించనుంది. సి సి ఎం టి 2025 లో మొత్తం 76 ప్రముఖ విద్యాసంస్థలు, సి సి ఎం ఎన్-2025 లో 32 సంస్థలు పాల్గొంటున్నాయి. వీటిలో 31 జాతీయ సాంకేతిక విద్యా సంస్థలు, జాతీయ ఎలక్ట్రానిక్స్, సమాచారం సాంకేతిక విద్యాసంస్థ, కొన్ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ లు, కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చిన సాంకేతిక విద్యాసంస్థలు, కొన్ని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ ఉన్నాయి.బుధవారం ఈ రెండు కౌన్సిలింగ్‌ల కోసం అధికారిక పోర్టల్స్ ప్రారంభించారు. సి సి ఎం టి పోర్టల్: https://ccmt.admissions. nic.in, సిసిఎంఎన్ పోర్టల్: https://ccmn.admissions.nic.in దరఖాస్తు దారులు తమ నమోదు ప్రారంభించే ముందు, సంబంధిత పోర్టల్స్‌లో అందుబాటులో ఉన్న సంపూర్ణ సమాచారం బ్రోచర్‌లను జాగ్రత్తగా చదవాలని సూచించారు. దరఖాస్తు నమోదు చివరి తేదీ 4 జూన్ 2025 అని తెలిపారు. అభ్యర్థుల సందేహాలకు వరంగల్ నిట్ లో ఒక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశారని వెల్లడించారు. దేశ వ్యాప్తంగా ఉన్న అగ్ర శ్రేణి సాంకేతిక సంస్థలలో పీజీ కోర్సుల్లో ప్రవేశం పొందాలనుకునే అర్హత గల అభ్యర్థులు ఈ కేంద్రీకృత అడ్మిషన్ ప్రక్రియలో పాల్గొనాలని సి సి ఎం టి, సి సి ఎం ఎన్ చైర్మన్, వరంగల్ నిట్ డైరెక్టర్ ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుధి కోరారు.

# ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలపై ఇచ్చిన ఆదేశాలు తక్షణమే అమలు జరపాలి

- కనీస కూలి రూ.700 ఇవ్వాలి
- బికెయంయు జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు



**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు కనీస సౌకర్యాలపై పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంగళవారం ఇచ్చిన ఆదేశాలను వెంటనే క్షేత్రస్థాయిలో అమలుజరపాలని భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ జాతీయ కార్యవర్గ సభ్యుడు తాటిపాముల వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మార్చి నెల మొదటి వారం నుండే ఎండలు ముదిరివ్యవసాయ కార్మికులు ఉపాధి కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పని ప్రదేశంలో నీడ కోసం టెంటు, మంచినీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ప్రథమ చికిత్స కిట్టు తదితర సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘాలుడిమాండ్ చేస్తే ప్రభుత్వం పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందున ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది కూలీలు ఎండ తీవ్రతకు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ఇచ్చిన ఆదేశాలు మార్చి లోనే ఇచ్చి ఉంటే ఇంత మంది ప్రాణాలు పోయేది కాదన్నారు. ఆలస్యంగా నైనా మేల్కొని ఆదేశాలు జారీ చేసిన విధంగాటెంటుమంచినీరు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు తక్షణమే పని ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున ఉ. 10 లోపు సా.4తర్వాత మాత్రమేపనులుచేయించాలన్నారు.కూలిలకు గతంలో లాగా సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. కేంద్రం నిర్ణయించిన కూలి రేటు న్యాయబద్ధంగా లేదనిరోజు కూలికనీసం రూ. 700 ఇవ్వాలని డిమాండ్ చేశారు. పనులకువెళ్తున్న క్రమంలో వడదెబ్బకు, రోడ్డు, ఇతరత్రా ప్రమాదాలకు గురై మరణించిన కుటుంబాలకు రూ. 25లక్షలు ఎక్స్గ్రేషియో చెల్లించి అన్ని విధాల ఆదుకోవాలని వెంకట్రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అలుగునూర్ సిఓఇని బాలురకే కేటాయించాలి...

- జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రం అందజేసిన టిజిపిఎ రాష్ట్ర కమిటి



**కరీంనగర్ జిల్లా,మే14(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ మండలం అలుగునూర్ సి ఓ ఇ బాల, బాలికల ఉమ్మడి గురుకుల పాఠశాల, కళాశాల గా 2007 లో ఏర్పడి నేటికి అత్యుత్తమ ఫలితాలు సాధించిన ఈ కళాశాల బాలురు, బాలికలకు వేర్వేరు క్యాంపస్లు ఏర్పాటు చేసే కార్యాచరణ లో బాలురకు ఉత్తర జోన్ లో సి ఓ ఇ లేకుండా పోతుందనీ సి ఓ ఇ ప్రస్తుతం ఉన్న ఉమ్మడి సి ఓ ఇ ని బాలురకు కేటాంచాలి అని ఇట్టి విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీస్తోకెల్లాలని కలెక్టర్ ని కలిసి వినతి పత్రం అందజేసి అట్టి సమస్యపై వివరంచగా తెలుపగా సానుకూలంగా స్పందించి ప్రభుత్వం చేస్తుంది తీసుకువెళ్లి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఒకవేళ బాలురను వేరువేరు చోట్లకు ట్రాన్స్ఫర్ చేసే బదులుగా వారిని అక్కడే ఉంచి, చింతకుంట బాలికల గురుకులాన్ని సిఓఈ గా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ రాష్ట్ర అద్యక్షులు అంబాల ప్రభాకర్ (ప్రభు)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు, రాష్ట్ర విజ్ఞం ఫండ్ వింగ్ కన్వీనర్ కన్నూరి శ్రీశైలం, సిరిసిల్ల జిల్లా ఇంచార్జి నగునూరి చందు, పేరెంట్స్ కాశిపేట శ్రీకాంత్, సంపత్ పాఠశాల మరియు కళాశాల సి ఓ ఇ తల్లితండ్రులు పాల్గొన్నారు.

# తెలుగు సాంప్రదాయాన్ని అవమాన పరుస్తున్న ప్రపంచ సుందరీమణులు!

- పర్యటనను ఆపాలని భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వేయి స్తంభాల దేవాలయం ఎదుట నిరసన



**హనుమకొండ, మే 14(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలుగు సాంప్రదాయాన్ని అవమానపరుస్తూ ప్రపంచ సుందరీమణులు పర్యటించడాన్ని ఖండిస్తున్నామని భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి అన్నారు. బుధవారం భారత జాతీయ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో వెయ్యి స్తంభాల దేవాలయం ఎదురు అందాల పోటీలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. అనంతరం పోలీసులు వారిని అరెస్టు చేసి హన్మకొండ పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా భారత జాతీయ మహిళా సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి మాట్లాడుతూ.. దేశంలో, ఇటు తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ కు ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. వరంగల్ అంటేనే సంస్కృతి, సాంప్రదాయాలకు పెట్టింది పేరు అని, ఇలాంటి సాంప్రదాయాన్ని సంస్కృతి సాంప్రదాయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో చెప్పుతున్నాయని ఆరోపించారు. ఈరోజు సాంప్రదాయాన్ని మరిచి సగం దుస్తులు ధరించి మిస్ వరల్డ్ గా నిలిచిన ప్రపంచ సుందరీమణులు వరంగల్ గడ్డపై తిరిగే అర్హత వారికి లేదన్నారు. తెలుగు ప్రజలకు సాంప్రదాయం నేర్పే నగరం ఓరుగల్లు నగరం అని, ఇలాంటి ఓరుగల్లు నగరం పై ప్రపంచ సుందరీమణులు వారి అందాలు తో వారి వేసుకున్న పొట్టి,పొట్టి దుస్తువులతో తెలంగాణ, తెలుగు సాంప్రదాయాన్ని అవమాన పరుస్తున్నారని తెలిపారు. ఈ ప్రపంచ సుందరీమణుల పోటీలకు సహకరించే నాయకులు, వారికి సపోర్ట్ చేసి మూడంచల భద్రత కల్పించడం సిగ్గుచేటున్నారు. దేశములో, రాష్ట్రాల్లో రోజురోజుకు పెరిగిపోతున్న హత్యలు, మానభంగాలకు కారణం ప్రపంచ సుందరీమణులు ధరించిన దుస్తులే వారికి శాపంగా మారుతున్నాయని, వారితో పాటు ప్రతి ఒక్క మహిళలను అదోలా చూస్తూన్నారని అన్నారు. మహిళలు వారు ధరించే వస్తువులు ధరించవద్దని సాంప్రదాయంగా ధరించి సాంప్రదాయ పద్ధతులు పాటించాలని కోరారు. ఈ నిరసన తెలిపిన వారిలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మండ సదాలక్ష్మి, సభ్యులు అనిత, కళ, మంచాల రమ, జయంత్, శివ పాల్గొన్నారు.



# చిరు వ్యాపారుల బతుకులను ఛిద్రం చేయద్దు!

**• కూలగొట్టిన చిరు వ్యాపారుల దుకాణాలను వెంటనే పునర్నిర్మించే వరకు పోరాడుతాం**

**• మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్**

**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** మిస్ వరల్డ్ కంటెస్టెంట్ కార్యక్రమం కోసం.. జీవన పోరాటం చేస్తున్న చిరు వ్యాపారుల బతుకులు సిద్ధం చేయద్దని, కూల్చివేసిన సముదాయాలను వెంటనే పునర్ నిర్మించాలని మాజీ ప్రభుత్వ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ డిమాండ్ చేశారు. బుధవారంఓరుగల్లు నగరంలోని చిరు వ్యాపారుల వ్యాపార సముదాయాలను కూల్చినందుకు నిరసనగా... ఆ పేదల పక్షాన భారత రాష్ట్ర సమితి పార్టీ బుధవారం రోజున వరంగల్ మహా నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి తమ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. అందగత్తెల కోసం చిరు వ్యాపారుల జీవితాలను ఆగం చేయొద్దని అన్నారు. చిరు వ్యాపారుల చట్టం ప్రకారం వాళ్లకి హక్కులు, రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ పదేండ్ల పాలనలో, మాజీ మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ హయాంలో ఓరుగల్లు పట్టణంలో వీధి వ్యాపారుల కోసం వెండింగ్ జోన్లు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. చిరు వ్యాపారుల సముదాయాలను ఆధునికరించడం, వసతులను కల్పించడం జరిగిందని వివరించారు. చిరు వ్యాపారులకు రుణాలు సైతం అందించడం జరిగిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి పెద్దల పై ప్రేమ... చిరు వ్యాపారులపై ప్రతాపం చూపుతోందని విమర్శించారు. చిరు వ్యాపారులపై కాంగ్రెస్ ప్రభుత్వం, మున్సిపల్ అధికారులు, పోలీసుల దౌర్జన్యం నశించాలని నినదించారు. చిరు వ్యాపారుల పక్షాన బీఆర్ఎస్ పార్టీ పోరాడుతుందని అన్నారు. ఓరుగల్లు చరిత్రను విశ్వవ్యాప్తం చేయడానికి మేము వ్యతిరేకం కాదు కానీ, అందగత్తెలు వస్తున్నారని, అమాయకుల జీవితాలను ఆగం చేయొద్దని కోరుతున్నామన్నారు. పండ్ల వ్యాపారులు, చాయ డబ్బాలు, పాన్ షాపులు ఇలా చిన్నచిన్న ఉపాధి కార్మికుల జీవితాలను ఆగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిరు వ్యాపారుల జీవితాలతో ఆడుకుంటుంది, ఆగం చేస్తోందన్నారు. కాంగ్రెస్ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరుగుతోందని, కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైందన్నారు. హామీల అమలు మరిచి పేదలపై దౌర్జన్యం, కూల్చివేతలు చేస్తోందని, దివ్యాంగురాలైన మహిళ స్వయం ఉపాధి పొందుతూ డబ్బా పెట్టుకుంటే దాన్ని కూడా కూల్చేశారని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు రోజుల గడివిస్తున్నాం రెండు రోజుల్లోగా కూలగొట్టిన చిరు వ్యాపారుల సముదాయాలను పునర్ నిర్మించాల్సిందేనని చెప్పారు. అనంతరం ఎంజీఎం కూడలిలో చిరు వ్యాపారుల కోసం ధర్నా రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో





గ్రేటర్ వరంగల్ డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు మరుపల్లి రవి, సిద్ధం రాజు, చెన్నం మధు, సంకు నర్సింగ్, సోదా కిరణ్, ఇమ్మడి లోహితా రాజు, మాజీ కార్పొరేటర్లు జోరిక రమేష్, మేకల బాబు రావు, తండమల్ల వేణు, పశ్చిమ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ పులి రజినీకాంత్, నాయకులు నయీమొద్దీన్, జానకీరాములు, రామ్మూర్తి, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, చిరు వ్యాపారులు పాల్గొన్నారు.

# గోరక్షకుల ముసుగులో చట్టాన్ని అతిక్రమించే వారిపై చర్యలు తీసుకోండి..

**• సర్టిఫైడ్ జంతువులను మాత్రమే వారసంతల్లోకి అనుమతించేట్లు చూడాలి**

**• జిల్లా కలెక్టర్‌కు, పోలీసు కమిషనర్‌కు ఎంఐఎం నగర అధ్యక్షుడు గులాం అహ్మద్ హుస్సేన్ విజ్ఞప్తి**

**కరీంనగర్ జిల్లా మే14(పిసిడబ్ల్యూ న్యూస్):** గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని, కావాలని దాష్టీకాన్ని ప్రదర్శించే వారిపై.. చర్యలు తీసుకోవాలని.. ఈదుల్ అజ్హా బక్రీద్ పండుగ నిర్వహణకై సహకరించాలని, ఎంఐఎం నగర అధ్యక్షుడు, తెలంగాణ హజ్ కమిటీ సభ్యులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ బుధవారం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని, జిల్లా పోలీసు కమిషనర్ గౌష్ ఆలంను బుధవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ.. బక్రీద్ లో ఖుర్బానీ ఇచ్చే జంతువుల్లో ఆవులు, చిన్న దూడలు, జింకల వంటివి లేకుండా జాగ్రత్తలు వహించాలని.. ఆరోగ్య కరమైన జంతువులు ఉండేట్లు, ఖచ్చితంగా పశువుల డాక్టర్ ధ్రువీకరించిన



సర్టిఫికెట్ ఉండేట్లు చూసుకోవాలని, చట్ట పరిధిలో ఉంటూ పండుగ జరుపుకోవాలని, చట్టాన్ని అతిక్రమించే పనులు చేయొద్దని, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ముస్లిం సమాజానికి పిలుపునిచ్చారు. జంతువులు రవాణా చేస్తున్నప్పుడు పోలీసులు ఆపితే వారికి సహకరించాలని, గోరక్షకుల ముసుగులో దుండగులు ఆపినచో తక్షణమే 100కు కాల్ చేయాలని, సమీపంలో ఉన్న పోలీసు స్టేషన్ కు సమాచారం అందించాలని కోరారు. గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే అల్లరి మూకలపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీకి విజ్ఞప్తి చేశారు. ముస్లింల పరంగా తాము ప్రభుత్వానికి, పోలీసులకు ఎల్లవేళలా సహకారం అందిస్తామని పేర్కొన్నారు. కానీ గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లో తీసుకొని సోషల్ మీడియాలో అభూత కల్పనలతో కల్పితాలు సృష్టించి, గొడవలకు కారణమయ్యే వారిపై, ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టే మూకల కదలికలపై నిఘా పెట్టి, నియంత్రించాలని, గోరక్షకుల ముసుగులో అనవసరంగా రాద్ధాంతం చేస్తే వారికి తమ వైపు నుండి గట్టి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గత సంవత్సరం కూడా గోరక్షకుల ముసుగులో చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని, వాహనాలు తనిఖీ చేపట్టారని వీరికి వాహనాలను తనిఖీ చేసే అధికారం ఎవరిచ్చారని ప్రశ్నించారు. ఎవరికైనా ఎలాంటి అభ్యంతరం ఉన్నచో పోలీసులను సహాయం కోరి వారికి నివేదించాలి కానీ చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ప్రశాంతమైన వాతావరణాన్ని చెడగొట్టాలని ప్రయత్నిస్తే, అనవసరంగా దాడులకు పాల్పడితే, అల్లరి మూకలకు గుణపాఠం తప్పదని చెప్పారు.

# ఎన్నికల ముందు గొర్ల కాపరులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**• గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ చేయించాలి**

**• ప్రమాదవశాత్తు మరణించినగొర్ల కాపరులకు రూ. 10 లక్షల ఎక్స్గ్రేషియో ఇవ్వాలి**

**• జిఎంపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడ బోయిన లింగయ్య**

**హనుమకొండ, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం ఎన్నికల ముందు గొల్ల కురుమలకు రూ. 2లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడుత గొర్రెల పంపిణీకీ బదులు నగదు బదిలీ ద్వారా రూ. 2 లక్షల రూపాయలు గొల్ల కురుమల అకౌంట్ లో వేస్తామని, ఇచ్చిన హామితో పాటు ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు రూ. 10 లక్షల ఎక్స్గ్రేషియో ఇవ్వాలని, గొర్ల కాపర్ల సహకార సంఘాలకు పాత పద్ధతిలోని ఎన్నికలు నిర్వహించి గొర్రెలు మేకలకు ఇన్సూరెన్స్ చేయించాలనీ. గొర్రెల, మేకల మేత కోసం కేటాయించిన 559 / 1016 జీవోల ప్రకారం చెరువు శిఖరం తుమ్మ చెట్లను ప్రభుత్వ భూములను గొర్ల కాపరుల సొసైటీలకు కేటాయించాలని, ప్రమాదవశాత్తు మరణించిన గొర్ల కాపరులకు రూ. 10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని, గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య షఫర్డ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎలక తుర్తి మండల కేంద్రంలోనీ స్థానిక యాదవ కమ్యూనిటీ హాల్ లో గొర్రెల, మేకల పెంపక దారుల సంఘం మండల కమిటీ సమావేశం కదారి సురేందర్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కాడబోయిన లింగయ్య షఫర్డ్ హాజరై మాట్లాడుతూ.. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం యాదవ్, కురుమలను మోసం చేసినట్టే నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వ్యవహరిస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు అధికారంలోకి వచ్చిన మూడు నెలల్లో యాదవ్, కురుమలకు 2 లక్షల నగదు బదిలీ ద్వారా రెండో విడత గొర్రెల పంపిణీ చేస్తామని తమ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందన్నారు. కానీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్స రాలు గడుస్తున్నా హామీని నెరవేర్చకుండా పాత ప్రభుత్వం అడుగుజాడల్లో నడుస్తుందని విమర్శించారు. అవినీతి సాకుతో నేటి ప్రభుత్వం గొర్రెలు ఇవ్వకుండా.., డి.డి.ల



డబ్బులు రిటర్న్ ఇవ్వడం విడ్డూరంగా ఉందని, పశు వైద్యశాలల్లో ఎలాంటి మందులు అందుబాటులో ఉండటంలేదని, రెండేండ్ల నుండి కనీసం నట్టల మందులు కూడా ఇవ్వటంలేదని, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీరోజు వీధి కుక్కల దాడులు, రకరకాల ప్రమాదాల్లో వందలాది గొర్రెలు చనిపోతున్నాయన్నారు. గొర్రెల కాపరులపై రాష్ట్ర వ్యాప్తంగా దాడులు దొంగతనాలు జరుగుతున్నాయని, అనేక గోర్లు, మేకలు రోడ్డు ప్రమాదంలో చనిపోయి గొర్ల కాపర్లు ఆర్థికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భీమా ఉందనే కారణం చూపి ప్రమాదవశాత్తు మరణిస్తున్న గొర్రెల కాపరులకు ఎక్స్రేషియో ఇవ్వడంలేదని, తీవ్రస్థాయిలో మండిపడ్డారు. యాదవ్, కురుమల సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఒక స్పష్టమైన విధానం లేదని, ఇప్పటికీ కూడా పశుసంవర్ధక శాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయించలేదని, ముఖ్యమంత్రి దగ్గరే ఆ శాఖ ఉండటంతో ఎవరికి కలిసే అవకాశం ఇవ్వటం లేదని, శాఖకు శాశ్వత డైరెక్టర్ ని, ఇతర అధికారులను నియమించడం లేదని, సమస్యలను ఎవరికి మొర పెట్టుకోవాలో అర్థం కాని స్థితిలో గొర్లకాపరులున్నారని, ప్రభుత్వ నిర్లక్ష్యానికి గురవుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిచో ఆందోళన పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం గొర్ల మేకలకు సంవత్సరానికి నాలుగు సార్లు నట్టల మందులు వేస్తామని, ఇప్పటి వరకు నట్టల మందులు వేయకపోవడం సరైనది కాదని అన్నారు. ప్రభుత్వమే గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని, సబ్సిడీ మీద జీవాలకు దాణా సరఫరా చేయాలని, తగినన్ని నిధులు కేటాయించి అన్ని గొర్రెలు, మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ప్రతీ మూడు నెలలకోసారి నట్టల నివారణ మందులు తాగించాలని, అన్ని రకాల మందులు, వాక్సిన్లు అందుబాటులో ఉండేలా చూడాలని, 50సం.ఎలు దాటిన గొర్రెల కాపరులకు నెలకు రూ.5,000/-ల పింఛన్ ఇవ్వాలని, వివిధ ప్రమాదాలలో చనిపోతున్న గొర్రెల కాపరులకు రూ. 10 లక్షల ఎక్స్రేషియో చెల్లించాలని, సొసైటీ అధ్యక్షులు పాలన అయిపోయి ఏళ్లు కడుస్తున్న సొసైటీలకు ఎన్నికలు జరపకపోకపోవడం సొసైటీ చేసే కుట్రేనని అన్నారు. సొసైటీలకు అన్నింటికి వెంటనే పశుసంవర్ధక శాఖ ఆధీనంలోనే ఎన్నికలు నిర్వహిచాలని, కొత్త జిల్లాల ప్రతిపాదికన జిల్లా యూనియన్లు విడదీసి రాష్ట్ర వ్యాప్తంగా ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించాని, జిల్లాలో ఉన్న అంగళ్ల (సంతల)ను గొర్రెల పెంపకందార్ల సొసైటీలకు కేటాయించాలని తదితర డిమాండ్ల పై భవిష్యత్తులో ఉద్యమించనున్నట్లు పేర్కొన్నారు. సంఘం నేతలు మాట్లాడుతూ.. గొర్రెలు మేకలకు మేత నీరు వైద్యం ప్రభుత్వం ప్రకటించిన 559 1016 జీవోలను చెరువు శిఖాలల ప్రభుత్వ భూములను గొర్ల కాపరుల సొసైటీలకు కేటాయించి గొర్ల కాపరుల సమస్యలు పరిష్కరించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సంఘం మండల అధ్యక్షులు కదారి సురేందర్ మాట్లాడారు. కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు అల్లి సమ్మయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీరోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ నాయకులు మలిశెట్టి వేణు



**సీరోలు మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** సీరోలు మండలం మన్నెగూడెం గ్రామంలో బుధవారం రోజున డోర్నకల్ శాసన సభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ రాంచందర్ నాయక్ అధ్యక్షతన జరిగిన కాంగ్రెస్ మండల పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా పరిశీలకులు రవళి రెడ్డి, పోట్ల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డిలు . వారి ఆధ్వర్యంలో కొత్తూరు( సి)గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు మలిశెట్టి వేణు నామినేషన్ దాఖలు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వడ్ల కల్లాలకే పరిమితమైన ఏసంగి ధాన్యం

**• కల్లంలోకి ధాన్యం వచ్చి సుమారు నెల రోజులు అయినా కూడా ధాన్యం కొనని అధికారులు • ఒక వైపు వర్ష సూచనతో బిక్కు బిక్కు మంటున్న రైతన్నలు**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 14,(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామలో ఏసంగి ధాన్యం కల్లాలకే పరిమితం అయ్యాయి. ధాన్యం కల్లాలకు వచ్చి సుమారు నెల రోజులు అయినా వాటిని పట్టించుకున్నవారే లేరని రైతులు వాపోతున్నారు. ఒక వైపు వర్షసూచనతో బిక్కు బిక్కు మంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రభుత్వం కేటాయించిన ధరకు ధాన్యం కోనుగోలు చేసి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## తెలంగాణ నూతన సిఎస్‌కెను కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే, ఇంచార్జ్ ఝాన్సి రెడ్డి



**తొర్రూర్ ప్రతినిధి,మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర కొత్త చీఫ్ సెక్రటరీగా నియమితులైన కె. రామకృష్ణ రావును బుధవారం కలిసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వారితో పాటు పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి కూడా ఉన్నారు. ఈ సందర్భంగా వారు కె. రామకృష్ణ రావు కు మిఠాయి అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర మరింత విశిష్టంగా ఉండాలని ఆకాంక్షించారు. పాలకుర్తి నియోజకవర్గ అభివృద్ధి పట్ల తమ ఆశయాలను కూడా వారు తెలియజేశారు. కె. రామకృష్ణ రావు తమకు అందించిన ఆదరణకు కృతజ్ఞతలు తెలిపారు మరియు అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు..

## వేములవాడ రాజన్న ఆలయ హుండీ లెక్కింపు

**వేములవాడ: మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం 20 రోజుల రాజన్న హుండీ ఆదాయం 1కోటి,65లక్షల, 84వెయిల,607 రూపాయలు. బంగారం:204 గ్రాముల,500 మిలిగ్రాములు. వెండిబీ13కిలోల,200 గ్రాములు. ఆలయ ఈఓ కె.వినోద్, కరీంనగర్ సహాయకమిషనర్ కార్యాలయ అధికారి సత్యనారాయణ పర్యవేక్షణలో ఆలయ ఉద్యోగులు,శ్రీ రాజ రాజేశ్వర సేవ సమితి వారిచే లెక్కించడం జరిగింది. ఎస్పీఎఫ్, హోమ్ గార్డులు భద్రత చర్యలు నిర్వహించారు.



# వర్షాలు పడక ముందే పాలకుర్తి రిజర్వాయర్ పనులను పూర్తి చేయాలి

**- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**





**తొర్రూర్ ప్రతినిధి,మే 14, (పిసిడబ్ల్యూ న్యూస్):** పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చెన్నూరు, పాలకుర్తి రిజర్వాయర్లపై సమీక్ష సమావేశం బుధవారం నిర్వహించారు. పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులు కాంట్రాక్టర్లతో కలిసి పాలకుర్తి రిజర్వాయర్ వద్దకు వెళ్లి ప్రాజెక్టును పరిశీలించారు. రిజర్వాయర్‌లో మిగిలి ఉన్న బ్యాలెన్స్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా వర్షాకాలం ప్రారంభానికి ముందే చిన్న చిన్న పనులను ముగించాలనే చూడాలని ఆదేశాలు ఇచ్చారు.రాబోయే వర్షాలకు ముందు రిజర్వాయర్ పనులు పూర్తయితేనే, నీటి నిల్వలు సమర్థంగా వినియోగించుకోవచ్చు. ప్రజలకు మేలు కలగాలంటే ఈ పనుల్లో నిర్లక్ష్యం ఉండకూడదు అని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు.ఈ సమయంలో వారిని స్థానిక నాయకులు, ఇరిగేషన్ ఇంజినీర్లు, కాంట్రాక్టర్లు కూడా అనుసరించారు. నియోజకవర్గ అభివృద్ధికి శ్రమిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈ నెల 15, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి గురువారం కాళేశ్వరం పర్యటనకు రానున్న సందర్భంగా పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా ఎస్పీ శ కిరణ్ ఖరే, ముఖ్యమంత్రి భద్రతా అధికారి వాసుదేవరెడ్డి తెలిపారు.బుధవారం కాళేశ్వరంలో ఈఓ కార్యాలయంలో ముఖ్యమంత్రి పర్యటనపై అధికారులతో భద్రతా ఏర్పాట్లపై సమీక్షనిర్వహించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ప్రజలెవ్వరూ అసౌకర్యానికి గురికాకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. హెలికాప్టర్ ద్వారా గురువారం సాయంత్రం 5 గంటలకు కాళేశ్వరం చేరుకుంటారని ముఖ్యమంత్రి రవాణా చేయు మార్గంలో పోలీస్ బందోబస్తు, బాంబ్ స్క్వాడ్, ట్రాఫిక్ కంట్రోల్, ఆయా విభాగాల సమన్వయంతో భద్రతా చర్యలుపర్యవేక్షణ చేయాలని తెలిపారు. మార్గంలో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎస్డీఆర్ఎఫ్, ఎన్డిఆర్ఎఫ్, సింగరేణి రెస్క్యూ బృందాల సేవలు వినియోగించ నున్నట్లు తెలిపారు. విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, ప్రత్యామ్నయంగా జనరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారులకు సూచించారు. బందోబస్తు ప్రతి ఒక్కరి బాధ్యతని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డిఓ రవి, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యా, వైద్య రంగాలకు ప్రభుత్వం పెద్దపీట

- గ్రామీణ ప్రాంత ప్రజల అందుబాటులోకి వైద్య సేవలు
- గ్రామాలలో ఆరోగ్య ఉప కేంద్రాల ఏర్పాటు
- ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో 20 లక్షల వ్యయంతో ఆరోగ్య ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు.చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల, నష్కల్ గ్రామాలలో నూతంగా మంజూరు అయిన ఆరోగ్య ఉప కేంద్రాల నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుధవారం శంకుస్థాపన చేసుకున్న ఆరోగ్య ఉప కేంద్రాలను 6నెలల్లో పూర్తి చేసి చిన్నపెండ్యాల, నష్కల్ గ్రామాల ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంత పేద ప్రజలకు మరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలనే ఉద్దేశ్యంతో పని చేస్తున్నామని అన్నారు. చిన్నపెండ్యాల గ్రామంలో ఎస్సీ కాలనీ ప్రధాన రోడ్డును సిసి రోడ్డు, ఆర్ అండ్ బీ రోడ్డు నుండి హెల్త్ సబ్ సెంటర్ వరకు సిసి రోడ్డుకు త్వరలోనే మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామానికి 55ఇందిరమ్మ ఇల్లు మంజూరు ఇచ్చానని త్వరలో మరిన్ని ఇల్లు మంజూరు ఇస్తానని తెలిపారు. 25ఏళ్ల క్రితం నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పుడే నష్కల్ గ్రామానికి బీటి రోడ్డు వేసానని అన్నారు. నష్కల్ నుండి ఉప్పుగల్ వరకు బీటి రోడ్డు నిర్మాణం మరియు మధ్యలో వాగు పై బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించానని త్వరలోనే మంజూరు వస్తుందని అన్నారు. అలాగే నష్కల్ ప్రధాన రోడ్డును రామాలయం వరకు రోడ్డు వెడల్పు మరియు సిసి రోడ్డు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో ఉందని, కావున ఒక్కొక్కటిగా అన్ని పనులు పూర్తి చేసుకుందామని తెలిపారు. ఇందుకు ప్రజలు సహకరించాలని కోరారు. నేను మాట ఇస్తే ఖచ్చితంగా చేస్తానని, ఇచ్చిన ప్రతీ హామీని నిలబెట్టుకుంటానని హామీ ఇచ్చారు. దానికి మీ అందరి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# జెమిలి ఎన్నికలతో దేశం మొత్తం లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు...

**- వన్ నేషన్ , వన్ ఎలక్షన్ తో దేశానికి ఎంతో మేలు...**

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి.**





**కరీంనగర్,మే14(పీసీడబ్ల్యూ న్యూస్):** వన్ నేషన్, వన్ ఎలక్షన్ (జమిలి ఎన్నికల) ఎన్నికల నిర్వహణ తో సమూల మార్పులు వస్తాయని , లోక్ సభ, అసెంబ్లీలకు కలిపి దేశం మొత్తం ఒకేసారి ఎన్నికలు చేపట్టడం వల్ల దేశానికి లాభమే తప్ప నష్టం లేదని, పైగా ఎంతో మేలు జరిగే అవకాశం ఉందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. "ఒక దేశం, ఒక ఎన్నిక " అంశంపై బిజెపి వన్ నేషన్ వన్ ఎలక్షన్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ సాయిని మల్లేశం, కో కన్వీనర్ లు మాడ వెంకట్ రెడ్డి, వాసాల రమేష్ ల ఆధ్వర్యంలో బుధవారం రోజున పట్టణంలోని కెమిస్ట్ భవన్లో మేధావులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై తమ అభిప్రాయాలను తెలియజేసి మాట్లాడారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికలు ఒకేసారి నిర్వహిస్తే సమయం ఆదాతో పాటు రెండుసార్లు ఎన్నికలు జరగకుండా వారంతా పరిపాలనపై దృష్టి పెట్టడానికి అవకాశం ఉంటుందన్నారు. అలాగే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలకు తరుచూ ఎన్నికల కోడ్ అడ్డంగా మారడం కూడా తగ్గుతుందన్నారు. ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఓటర్ల పోలింగ్ శాతం కూడా గణనీయంగా పెరుగుతుందన్నారు. ముఖ్యంగా స్వాతంత్రం వచ్చిన తర్వాత 1967 వరకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు, లోక్ సభకు ఒకేసారి ఎన్నికలు జరిగేవని, ఆ తర్వాత కొన్ని రాష్ట్రాల అసెంబ్లీలు రద్దు కావడం, 1970 లో ఏడాది ముందే లోక్ సభ రద్దు చేయడంతో ఈ విధానం మారిపోయిందన్నారు. 1983లో ఎన్నికల కమిషన్ మరోసారి జమిలి ఎన్నికల ప్రతిపాదనను తెరపైకి తెచ్చిందని, 1999లో లా కమిషన్ నివేదిక ఒకే దేశం ఒకే ఎన్నిక విధానాన్ని లేవనెత్తిన అది ఆచరణలోకి రాలేదన్నారు. రాష్ట్రాల అసెంబ్లీలకు, లోక్ సభ ఎన్నికల కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చులు చేస్తుందని , వేర్వేరు సమయాల్లో ఎన్నికలు నిర్వహించడం వల్ల జరుగుతున్న భారీ ఖర్చులను అరికట్టడానికి, ప్రజా ధనాన్ని వృధా కాకుండా, ఎన్నికల నిర్వహణలో సమూల మార్పులు చేపట్టడానికి జమిలి ఎన్నికలను తీసుకురావాల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం గుర్తించి, ఆదిశగానే 2016 లో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జమిలి ఎన్నికల ఆలోచనలను ప్రతిపాదించారనే విషయాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. దీనిపై 2017లో నీతి ఆయోగ్ తగిన కసరత్తు చేసిందన్నారు. 2022 డిసెంబర్లో జెమిలీ ఎన్నికలపై లా కమిషన్ వివిధ పార్టీలు, ఈసీ, అధికారులు, విద్యావేత్తలు, నిపుణుల, అభిప్రాయాలను ఆహ్వానించిందన్నారు. ఆ తదనంతరం కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో కమిటీని కూడా ఏర్పాటు చేసిందన్నారు. దీనిపై కమిటీ కేంద్రనికి నివేదిక కూడా అందజేసిందన్నారు. ప్రధానంగా ఈ నివేదికలో లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించేందుకు అవసరమైన రాజ్యాంగ సవరణలు, చట్టపరమైన మార్పులను సూచించిందని , అలాగే ఈ జమిలి ఎన్నికల విధానం ద్వారా ఎన్నికల నిర్వహణ ఖర్చులు తగ్గించి, అభివృద్ధి, సామాజిక ఐక్యతను పెంపొందించ ˆవచ్చని కమిటీ పేర్కొందన్నారు. కమిటీ నివేదికను కేంద్ర కేబినెట్ ఆమోదించిందని తెలిపారు. ఈ ప్రతిపాదన చట్టంగా మారితే, లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతాయని, . అనంతరం 100 రోజుల్లోగా నగర, పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలనే యోచన చేసిందన్నారు..కమిటీ సిఫార్సులను అమలు చేయడానికి పార్లమెంట్ ఆమోదంతో పాటు, కొన్ని రాజ్యాంగ సవరణలకు రాష్ట్రాల అసెంబ్లీలు కూడా ఆమోదం తెలపాలని, ఈ ప్రతిపాదనపై రాజకీయ పార్టీల మధ్య భిన్నాభిప్రా యాలు ఉన్నాయని, కొన్ని పార్టీలు జమిలి, ఎన్నికలపై మద్దతు తెలుపుతుంటే, మరికొన్ని వ్యతిరేకిస్తున్నాయ న్నారు.. అందుకే జెమిలీ ఎన్నికల విషయంలో రాజకీయ పార్టీలందరినీ ఏకాభిప్రాయానికి తీసుకువచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయ న్నారు. ఈ ఎన్నికలపై ప్రజలందరికీ అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం మాజీ మేయర్ సునీల్ రావు, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు ,మాజీ ఎంపీపీ వాసాల రమేష్ , సమావేశంలో పాల్గొన్న పలువురు మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై మాట్లాడారు. . ఇట్టి సమావేశానికి ముందుగా పహ ల్గం ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో మృతి చెందిన వారికి, ఇటీవల ఆపరేషన్ సింధూర్ లో వీరమరణం పొందిన సైనికులకు ఘన నివాళులు అర్పించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ ప్రోగ్రాంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోమల ఆంజనేయులు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిలపు రమేష్, బంగారు రాజేంద్ర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్,పార్లమెంట్ కన్వీనర్ బోయిన పల్లి ప్రవీణ్ రావు , మేధావులు వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కన్వీనర్, కో కన్వీనర్ లు, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కురవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా నామినేషన్ దాఖలు చేసిన సీనియర్ నాయకులు శ్యామల శ్రీనివాస్...



**కురవి మే 14(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలో జరిగిన వీరభద్ర ఏసి ఫంక్షన్ హాల్ లో జరిగిన సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో పార్టీ నిర్మాణం కోసం జరుగుతున్న బ్లాక్, మండల,గ్రామ అధ్యక్షుల ఎన్నిక కోసం మోదుగుల గూడెం గ్రామానికి చెందిన శ్యామల శ్రీనివాస్ మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి,డోర్నకల్ ఎమ్మెల్యే ,ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ వారి ఆధ్వర్యంలో,కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ లు పొట్ల నాగేశ్వరావు, రవళి రెడ్డి ల సమక్షంలో కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నామినేషన్ దాఖలు చేశారు.దీనికి ప్రతి స్పందనగా శ్యామల శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ సూచించిన నియమ నిబంధనలు కట్టుబడి కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉండి ఏ కార్యక్రమాన్ని అప్పగించిన దగ్గరుండి అమలు అయ్యే విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో కార్యకర్తలు అందరినీ సమన్వయంగా చేసుకొని కురవి మండలంలో భారీ మెజార్టీ ఇవ్వడం జరిగింది. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఏ పదవి ఇచ్చిన, ఇవ్వకపోయినా పార్టీ చేసే కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించి,నియమ నిబంధనలతో కట్టుబడి అందరిని కలుపుకొని పోతూ కాంగ్రెస్ పార్టీకి ప్రవేశపెట్టిన పథకాలను కురవి మండలంలో గ్రామ గ్రామానికి మన పథకాలను చేరవేరుస్తూ మన ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజలందరికీ తెలియజేసేలాగా డోర్నకల్ నియోజకవర్గంలో ఎక్కడ ఏ ప్రోగ్రాం జరిగిన నా వంతు బాధ్యతగా కాంగ్రెస్ కార్యకర్తలను అందర్నీ తీసుకువెళ్లి కార్యక్రమాన్ని విజయవంతం చేపించాను. అదే కాకా ఎన్నో సేవాదృకమైన కార్యక్రమాలను చేస్తానని కురవి మండలానికి కాంగ్రెస్ పార్టీకి మంచి పేరును తీసుకువచ్చి నా శాయశక్తుల కృషి చేస్తానని నన్ను నమ్మికుని ఉన్న మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపుతూ కురవి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గా ఎన్నిక చేయాలని కోరారు.

# సరస్వతి పుష్కరాలకు విస్తృత ఏర్పాట్లు

- దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శైలజా రామయ్యర్





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు జరిగే సరస్వతి పుష్కరాల సందర్భంగా విచ్చేయు భక్తులకు అన్ని ఏర్పాట్లు పూర్తయినట్లు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ తెలిపారు.బుధవారం సరస్వతి ఘాట్ వద్ద ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సరస్వతి మాతా విగ్రహం,ఘాట్ ప్రారంభోత్సవం చేస్తారని,పుష్కర స్నానమాచరించి స్వామి వారిని దర్శించుకుంటారని, అనంతరం త్రివేణి సంగమంలో మొట్ట మొదటి సారిగా కాశీ పండితులు నిర్వహించనున్న నదీ హారతిలో పాల్గొంటారని తెలిపారు.మన రాష్ట్రంలో మొట్ట మొదటిసారిగా పెద్ద ఎత్తున పుష్కరాలు నిర్వహిస్తున్నామని జిల్లా యంత్రాంగం భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.అధికారులు అప్రమత్తంగా ఉండాలని,భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉందని ఆమె సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్‌తో మహిళలు ముందుకు సాగాలి

- అపూర్వ ఘన స్వాగతం పలికిన జిల్లా యంత్రాంగం
- రామప్ప ఆలయాన్ని సందర్శించిన ప్రపంచ సుందరీమణుల బృందం
- రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి వర్యులు దాసరి అనసూయ (సీతక్క)
- గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య ప్రదర్శనలతో కళాకారుల స్వాగతం

**హనుమకొండ, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ తో మహిళలు ముందుకు సాగాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దాసరి అనసూయ (సీతక్క) అన్నారు. వరల్డ్ హెరిటేజ్ దేవాలయంగా యునెస్కో వారిచే గుర్తింపు పొందిన రామప్ప ఆలయాన్ని బుధవారం 35 దేశాలకు చెందిన ప్రతినిధులతో కూడిన ప్రపంచ సుందరీమణుల టీమ్ సందర్శించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్, ఎస్పీ శబరిష జిల్లా అధికారులు, టూరిజం శాఖ అధికారులు ప్రపంచ సుందరీమణుల బృందానికి గిరిజన సాంప్రదాయ కొమ్ముకోయ నృత్య కళాకారుల ప్రదర్శన ద్వారా ఆత్మీయ ఘన స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకున్న సుందరీమణుల ఎవరికి వారే స్వయంగా కాళ్లు కడుక్కొని పూజలు చేసేందుకు ఆలయంలోకి వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు సిబ్బంది వారికి ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ విశిష్టత చరిత్ర ఆలయ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పురాతన ఆలయం రామప్ప





ఆలయాన్ని తిలకించి మంత్ర ముగ్ధులయ్యారు. ఆలయ తీరుతన్నులను తనివి తీర తిలకించి ఫిదా అయ్యారు. తెలుగుదనం ఉట్టిపడేలా పట్టుచీర / పట్టు పరికిణిలు కట్టుకొని తిలకం దిద్దుకొని అచ్చం తెలంగాణ అమ్మాయిల లాగా రామప్ప ఆలయం ప్రపంచ సుందరిమణులు సందర్శించారు. ఆలయానికి సంబంధించిన చిత్రాలను సెల్ ఫోన్ లలో ఫోటోలు తీసుకున్నారు. ప్రపంచ సుందరిమణుల పర్యటన సజావుగా జరిగేలా రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ప్రత్యేకంగా పర్యవేక్షించారు. అనంతరం రామప్ప ఆలయం ఆవరణలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణం వద్ద తెలంగాణ సాహిత్య అకాడమీ మరియు భాషా సాంస్కృతిక శాఖ వారి రాణి రుద్రమదేవి వేషధారణలో తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్ పర్సన్ శ్రీమతి అలేఖ్య పుంజరి ఆధ్వర్యంలో కాకతీయ రాజుల పరిపాలన చారిత్రాత్మక అంశాలను నృత్య రూపం, రంజిత్ పేరణి నృత్య కళా బృందం వారిచే పేరణి నృత్యం, 65 మంది పేరణి కళాకారులతో సత్యం శివం సుందరం శివతాండవం, లైట్ %డ% సౌండ్ షో ప్రదర్శించారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ.. సాంస్కృతిక చారిత్రక కట్టడాలకు నిలయం ములుగు ప్రాంతమని, ఇక్కడికి ప్రపంచ సుందరిమణుల పోటీల కోసం 35 దేశాల నుంచి విచ్చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ప్రకృతితో కలిసిపోయి శతాబ్దాల పాటు జీవించిన గిరిజనుల జీవన విధానం, ఆత్మగౌరవం స్వాతంత్రం కోసం రాజులకు వ్యతిరేకంగా పోరాటం చేసిన సమ్మక్క సారలమ్మ ధీరత్వం నిదర్శనం ములుగు జిల్లా అని అన్నారు. మహిళలు ధైర్యవంతులు శక్తివంతులని సమ్మక్క సారలమ్మ, రాణి రుద్రమదేవి నిరూపించారని తెలిపారు. నేడు మంత్రిగా మాత్రమే కాకుండా ఈ ప్రాంత బిడ్డగా ఈ వేడుకకు హాజరు కావడం సంతోషంగా ఉందని, అందం అనేది కేవలం బాహ్యంగా కనిపించేది కాదని, నిజమైన అందం మనసు లోపల ఉంటుందని, ఇతరుల అభివృద్ధి చేయడంలో దాగి ఉంటుందని అన్నారు.ములుగు ప్రాంతం సృజనాత్మకతకు, దైవత్వానికి కేంద్రంగా ఉంటుందని, యునెస్కో గుర్తించిన వరల్డ్ హెరిటేజ్ సైట్ రామప్ప ఆలయం 13వ శతాబ్దంలో కాకతీయ రాజులు నిర్మించారని, ఈ ప్రాంత ఔన్నత్యం గొప్పతనానికి ప్రత్యేకగా ఈ నిర్మాణం నిలుస్తుందని అన్నారు. పూర్వీకులైన కాకతీయ రాజులు టెంపుల్ టౌన్స్ , ట్యాంక్ నిర్మాణం చేశారని , అదే విధంగా నేడు మహిళలు కరేజ్, కాంపాసన్ , కమిట్ మెంట్ పెంచుకోవాలని, దీని ద్వారా మన వ్యక్తిత్వం తో పాటు సమగ్ర అభివృద్ధికి ఉపయోగపడుతుందని అన్నారు ప్రపంచ సుందరిమణుల పోటీల్లో పాల్గొనే మహిళలందరికీ ములుగు ప్రాంత ప్రజల తరఫున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి సీతక్క ప్రపంచ సుందరి



మనలను డయాస్ మీదికి ఆహ్వానించి గౌరవ సూచీకంగా ఘనంగా సత్కరించారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ వారి ఆధ్వర్యంలో రచించి ముద్రించబడిన కాకతీయుల కళా వైభవం పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,, జిల్లా కలెక్టర్ టి.ఎస్ దివాకర జిల్లా ఎస్పీ శబరిష ఇతర ప్రజా ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

## ఖిలా వరంగల్ కోటలో మిస్ వరల్డ్ పోటీదారులకు స్వాగతం పలికిన వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య





**హనుమకొండ, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పర్యటనలో భాగంగా ఖిలా వరంగల్ కోటకు చేరుకున్న మిస్ వరల్డ్ పోటీదారులతో కలసి మంత్రి కొండ సురేఖ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలుడాక్టర్ కడియం కావ్య కాకతీయుల కీర్తి తోరణంతో పాటు శిల్ప సంపద, కోట యొక్క వైభవాన్ని సందర్శించారు. ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సౌండ్ అండ్ లైట్ షో, సాంస్కృతిక ప్రదర్శనలను తిలకించారు. మిస్ వరల్డ్ పోటీ దారులకు ఎంపీ డా.కడియం కావ్య జ్ఞాపికలను అందజేశారు.

## హనుమాన్ జయంతి సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని పలు సూచనలు

**గంగాధర, మే 14(పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంలోని ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం రాబోయే పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాల సందర్భంగా విచ్చేస్తున్న హనుమాన్ మాలదారులకు మరియు భక్తులకు అన్నిరకాల సౌకర్యాలు కల్పించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ , జిల్లా S.P, దేవస్థాన E.O , కొండగట్టు జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర అధికారులతో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని అన్ని విభాగాల వారు సమన్వయం చేసుకోవాలని అధికారులకు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేసిన గౌరవ చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ శ్రీ మేడిపల్లి సత్యం.



## రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు





**జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలం:త్వరలో జరగనున్న స్థానిక జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.టేకుమట్ల మండలం కేంద్రంలో ఓ ప్రైవేటు స్థలంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్ అధ్యక్షతన మండలంలోని అన్ని గ్రామాల ముఖ్య నేతలతో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, సంస్థాగత ఎన్నికల జిల్లా పరిశీలకులు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, మాసంపెల్లి లింగాజి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.**సీఎం సహాయ నిధి అండగా నిలుస్తోంది** పేద, నిరుపేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే జీఎస్సార్ అన్నారు. ఈరోజు టేకుమట్లలో సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మొత్తం 20 మందికి సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులకు రూ.11,50,500 విలువ కలిగిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. ఆపదలో సీఎం సహాయనిధి ఆపద్బాంధులా ఆదుకుంటుందని తెలిపారు. మానవతా దృక్పథంతో సీఎం రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి ఆర్థిక సహాయాన్ని మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. పేద ప్రజలను ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వ అనేక సంక్షేమ పథకాలను అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.రామకృష్ణాపూర్(టీ) నుండి టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ వరకు జై బాపూ, జై భీమ్, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రటేకుమట్లలో సంస్థాగత నిర్మాణ సన్నాహక సమావేశం అనంతరం రామకృష్ణాపూర్(టీ) నుండి టేకుమట్ల అంబేద్కర్ సెంటర్ వరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన జై భీమ్, జై బాపూ, జై సంవీధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రలో అతిథులు పాల్గొన్నారు. అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఇటు అన్ని కార్యక్రమాలలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఖిలా వరంగల్ కోటను సందర్శించిన వివిధ దేశాల సుందరీమణుల బృందం

- కాకతీయ కళాతోరణం వద్ద ఫోటోలు దిగిన వివిధ దేశాల సుందరీమణులు
- సుందరీమణులకు అందించే కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు



**హనుమకొండ, మే 14 (పిసిడబ్ల్యూ న్యూస్):**కాకతీయ చారిత్రక కట్టడాలను తిలకించి, సౌండ్ అండ్ లైట్, ఫ్లియా మార్కెట్, సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన సుందరిమణులకు ఈ సందర్భంగా మిస్ అర్జెంటీనా, మిస్ కెనడా, మిస్ పనామా, యునైటెడ్ స్టేట్స్, పరాగ్వే తదితరులు తెలంగాణ సాంప్రదాయం, సంస్కృతి అద్భుతమైనదని కొనియాడారు. ప్రపంచ సుందరీమణుల పోటీల్లో భాగంగా ఓరుగల్లు సందర్శించిన సుందరిమణులకు వరంగల్ కోటలో రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు హుస్సేన్ నాయక్ , ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,కుడా చైర్మన్ వెంకట్రామిరెడ్డి, జిడబ్ల్యూ ఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్వినీ తానాజీ వాఖేడే, చేతుల మీదుగా వరంగల్ ప్రఖ్యాతిగాంచిన చేనేత కలంకారి దర్టీస్, చపాట మిర్చి, పాకాల, కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా రూపొందించిన సావనీర్ లో కూడిన బహుమతులను సుందరీమణులకు అందించే కార్యక్రమంలో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆదనపు కలెక్టర్ సంధ్యారాణి, డిసిపి అంకిత్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# కేన్స్ 2025లో ఊర్వశి రౌతేలా క్యాట్‌వాక్

78వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్ మంగళవారం అంగరంగ వైభవంగా మొదలైంది. ప్రతీసారి లాగే, ఈసారి కూడా బాలీవుడ్ బ్యూటీ, డాకు మహారాజ్ ఫేమ్ ఊర్వశి రౌతేలా రెడ్ కార్పెట్‌పై తనదైన స్టైల్‌లో మెరిసింది. బోల్డ్ ఫ్యాషన్ ఛాయిస్‌లతో ఎప్పుడూ వార్తల్లో నిలిచే ఈ ముద్దుగుమ్మ, ఈసారి రంగురంగుల డ్రెస్సులో, మిలమిల మెరిసే చిలుక ఆకారంలో ఉన్న క్లచ్‌తో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్‌గా నిలిచింది. కొందరు ఆమె లుక్‌కి ఫిదా అయితే, మరికొందరు మాత్రం సోషల్ మీడియాలో సరదాగా ట్రోల్స్ వేస్తూ రచ్చ చేశారు. దీంతో మిక్స్‌డ్ రెస్పాన్సెస్ వచ్చాయి. ఊర్వశి రంగురంగుల ఫిష్‌టైల్ గౌనులో దర్శనమిచ్చింది. ఈ స్ట్రాప్‌లెస్ డ్రెస్సులో రెడ్, బ్లూ, యెల్లో కలర్స్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దీనికి తోడు పొడవాటి ట్రైల్ (పొడవాటి తోక లాంటిది) ఈ ముద్దుగుమ్మ లుక్‌కి మరింత డ్రామాటిక్ టచ్ ఇచ్చింది. ఈ డ్రెస్సుకి తగ్గట్టుగా మ్యాచింగ్ కిరీటం, పెద్ద చెవిపోగులు, బోల్డ్ ఐ మేకప్‌తో అదరగొట్టింది. ఈ మొత్తం గెటప్, కేన్స్‌లో ఈ ఐటమ్ బాంబ్ "ఔట్ -ఆఫ్-ది-బాక్స్" స్టైల్‌ని కళ్లకు కట్టింది.

కానీ, అందరి కళ్లూ ఆమె చేతిలో ఉన్న స్పెషల్ యాక్సెసరీ మీదే పడ్డాయి. అదే చిలుక ఆకారంలో క్రిస్టల్స్‌తో పొదిగిన క్లచ్‌ఈ క్లచ్‌ను ప్రముఖ లగ్జరీ డిజైనర్ జుడిత్ లీబర్ తయారుచేశారు. దీని ఖరీదు సుమారు 5,495 డాలర్లు (అంటే మన కరెన్సీలో దాదాపు రూ.4,68,000). చిలుక ఆకారంలో, మొత్తం క్రిస్టల్స్‌తో తళతళలాడుతున్న ఈ బ్యాగ్ క్షణాల్లో అందరి దృష్టినీ లాగేసింది. ఊర్వశి కూడా ఫొటోగ్రాఫర్లకు పోజులిస్తూ ఆ విచిత్రమైన క్లచ్‌కి ముద్దు పెడుతూ రెడ్ కార్పెట్ మీద మరింత హడావిడి చేసింది. ప్రముఖ ఫ్యాషన్ వాచ్‌డాగ్ 'డైట్ సబ్యా' ఈ లగ్జరీ యాక్సెసరీ గురించి పోస్ట్ చేసి, దాని ధరను బయటపెట్టడంతో సోషల్ మీడియాలో ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఊర్వశి తన కేన్స్ ఎంట్రీ వీడియోను సోషల్ మీడియాలో షేర్ చేసిన వెంటనే, కామెంట్ల వర్షం కురిసింది. ఆ వీడియోలో ఆమె లగ్జరీ కారు దిగి, తన ప్యారట్ క్లచ్‌ను గర్వంగా పట్టుకుని రెడ్ కార్పెట్ వైపు నడుస్తూ కనిపించింది. ఫ్యాన్స్ ఈ భామ బోల్డ్ లుక్‌ని మెచ్చుకుంటే, నెటిజన్లు మాత్రం సెటైర్లతో ఒక ఆట ఆడుకున్నారు. "తెల్లవారుజామున 3 గంటలకు పోస్ట్ చేసిన మొదటి భారతీయ నటి" అని ఒకరు, "విదేశంలో కారు దిగిన మొదటి భారతీయ మహిళ" అని మరొకరు చమత్కరించారు. ఐశ్వర్య రాయ్ బచ్చన్ 2018 కేన్స్ లుక్‌తో కూడా కొందరు పోల్చారు. ఈ వాల్తేరు వీరయ్య నటి గతంలో చాలాసార్లు కేన్స్ ఫెస్టివల్‌కి హాజరైంది. ప్రతీసారి ఆమె వేసుకునే డ్రెస్సులు, ఎంచుకునే ఫ్యాషన్ చర్చనీయాంశంగా మారుతాయి. పొగడ్తలు వచ్చినా, ట్రోల్స్ వచ్చినా... ఈ స్కందా నటి మాత్రం ట్రెండింగ్‌లో ఉండటం ఖాయం.








## ఓటీటీలోకి హిట్ 3..


యువ హీరో నాని లీడ్ రోల్‌లో నటించిన తాజా చిత్రం హిట్-3: ది థర్డ్ కేస్ థియేటర్లలో ఘన విజయం సాధించడంతో ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ రిలీజ్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. హిట్ సిరీస్‌లో మూడో భాగంగా విడుదలైన ఈ సినిమాకు శైలేష్ కొలను దర్శకత్వం వహించారు ప్రస్తుతం చాలా థియేటర్లలో ఈ సినిమాకు హౌస్‌ఫుల్ కలెక్షన్లు వస్తుండటంతో చిత్ర బృందం ఇటీవలే సక్సెస్ మీట్ నిర్వహించింది.ఇక ఈ సినిమా ఓటీటీలో ఎప్పుడెప్పుడు వస్తుందా అని సినీ ప్రేమికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. తాజా సమాచారం మేరకు, నెట్‌ఫ్లిక్స్ హిట్-3 డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను దక్కించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం నెట్‌ఫ్లిక్స్ చిత్ర బృందానికి రూ. 50 కోట్లకు పైగా చెల్లించినట్లు సమాచారం. థియేటర్లలో విడుదలైన 5 వారాల తర్వాత ఓటీటీలో స్ట్రీమింగ్ చేయాలన్న డీల్ కుదిరిందని టాక్. అంటే జూన్ మొదటి లేదా రెండో వారంలో హిట్-3 నెట్‌ఫ్లిక్స్‌లో అందుబాటులోకి వచ్చే అవకాశముంది.శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో హీరోయిన్‌గా నటించగా, సూర్య శ్రీనివాస్, రావు రమేష్, సముద్ర ఖని, కోమలి ప్రసాద్, నెపోలియన్, రవీంద్ర విజయ్, ప్రతీక్ బబ్బర్, టిస్కా చోప్రా కీలక పాత్రల్లో నటించారు. అదేవిధంగా, కొంతమంది స్టార్ హీరోలు క్యామియో రోల్స్ లో కనిపించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. సంగీతాన్ని మిక్కీ జే. మేయర్ అందించారు. త్వరలోనే హిట్-3 ఓటీటీ రిలీజ్‌కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడనుంది.

## లండన్‌లో రామ్‌చరణ్‌ను కలిసిన ప్రఖ్యాత బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్




ప్రముఖ నటుడు రామ్ చరణ్‌ను లండన్‌లో ప్రముఖ బాక్సర్ జూలియన్ ఫ్రాన్సిస్ కలిశారు. ప్రస్తుతం లండన్ పర్యటనలో ఉన్న రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని అక్కడి ప్రఖ్యాత మేడమ్ టూస్సాడ్స్‌లో ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి రామ్‌చరణ్ కుటుంబ సమేతంగా లండన్‌కు వెళ్లారు. ఈ క్రమంలో బ్రిటిష్ హెవీ వెయిట్ ఛాంపియన్‌గా ఐదుసార్లు, కామన్వెల్త్ ఛాంపియన్‌గా నాలుగుసార్లు గెలిచిన బాక్సర్ జూలియస్ ఫ్రాన్సిస్ మంగళవారం రామ్ చరణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా బాక్సింగ్ బెల్ట్‌ను తన భుజంపై వేయమని రామ్ చరణ్‌ను జూలియస్ కోరారు. ఇందుకు సంబంధించిన ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.కాగా, మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో రామ్ చరణ్ మైనపు విగ్రహాన్ని స్వయంగా చరణ్ చేతుల మీదుగా ఆవిష్కరించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో చరణ్ సతీమణి ఉపాసన, కుమార్తె క్లీంకార, తల్లిదండ్రులు చిరంజీవి, సురేఖ పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫోటోలు, వీడియోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

## వివాదంలో చిక్కుకున్న 'డీడీ నెక్స్ట్ లెవల్' చిత్రం




ప్రముఖ తమిళ నటుడు సంతానం ప్రధాన పాత్రలో నటించిన హారర్ కామెడీ చిత్రం 'డీడీ నెక్స్ట్ లెవెల్' వివాదంలో చిక్కుకుంది. ఈ చిత్రానికి సంబంధించి ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ఈ చిత్రం మే 16న థియేటర్లలో విడుదల కావాల్సి ఉంది.

అయితే, ఈ చిత్రంలోని కిస్సా 47 పాట హిందువుల ఆస్తిక భావాలకు, తిరుమల శ్రీవారిని అవమానించేలా ఉందని ఆరోపణలు వెల్లువెత్తాయి. దీనిపై సేలంకు చెందిన బీజేపీ లీగల్ టీమ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కిస్సా 47 పాటలో వాడిన 'గోవింద గోవింద' అనే పదాలు తిరుపతి ఏడుకొండలలో భక్తులు ఆరాధించే పవిత్ర స్వామికి సంబంధించినవని, పాటలో ఈ పదాలు ఉపయోగించడం హిందూ సంప్రదాయాన్ని దూషించే విధంగా ఉందని, భక్తి గీతాలలో ఉపయోగించే పవిత్రమైన పదాలకు అవమానకరమని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ వివాదంపై తాజాగా నటుడు సంతానం స్పందించారు. తాము ఏ ఒక్కరి మనోభావాలను దెబ్బతీసే విధంగా సినిమా తీయలేదని ఆయన అన్నారు. అలా ఉంటే తమకు సెన్సార్ నుంచి క్లియరెన్స్ వచ్చి ఉండేది కాదన్నారు. సెన్సార్ బోర్డు నుంచి అన్ని విధాలుగా పాజిటివ్ రెస్పాన్స్ వచ్చింది కనుక తాము సినిమాను ఎప్పుడెప్పుడు విడుదల చేద్దామా అని ఎదురు చూస్తున్నామని తెలిపారు. సెన్సార్ బోర్డు నిబంధనలకు అనుగుణంగానే సినిమాను రూపొందించామని, ఏ ఒక్కరి విషయంలోనూ తప్పుగా వ్యవహరించలేదని స్పష్టం చేశారు. తాము రోడ్డున పోయే ప్రతి ఒక్కరికీ సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని ఆరోపణలు చేసే వారిని ఉద్దేశించి ఘాటుగా బదులిచ్చారు.

## బాలీవుడ్ లో కీర్తి సురేష్‌కి మరో బంపర్ ఆఫర్!



కీర్తి సురేష్ అలియాస్ కళావతి %-%బేబీజాన్%-% తో బాలీవుడ్ లో లాంచ్ అయిన సంగతి తెలిసిందే. ఇందులో వరుణ్ ధావన్ కి జోడీగా నటించింది. భారీ యాక్షన్ థ్రిల్లర్ గా రిలీజ్ అయిన చిత్రం మాత్రం ఆశించిన ఫలితాలు సాధించలేదు. దీంతో కళావతికి ఆరంభంలో చేదు అనుభవం తప్పలేదు. అయినా కీర్తికి కొత్త ఛాన్సులకేమి కొదవలేదన్నట్లు బ్యాక్ టూ బ్యాక్ ఛాన్సులందుకుంటుందనే ప్రచారం బాలీవుడ్ మీడియాలో పీక్స్ లో జరుగుతోంది.

ఇప్పటికే కొన్ని ప్రాజెక్ట్ లకు సంబంధించి అగ్రిమెంట్ జరిగినట్లు వార్తలొస్తున్నాయి. ఆ సినిమాలేంటి? అన్నది బయటకు రాలేదు కానీ తాజాగా రాజ్ కుమార్ రావుకి జోడీగా మరో చిత్రంలో ఎంపికైనట్లు తెలుస్తోంది. విద్యా వ్యవస్థ నేపత్యంలో రాజ్ కుమార్ రావు హీరోగా ఓ సినిమాకు సన్నాహాలు జరుగు తున్నాయి. ఈ చిత్రాన్ని ఆయనే సొంత బ్యానర్లో నిర్మిస్తున్నారు. %-%సెక్టార్ 36%-% ఫేం ఆదిత్యా నింబాల్కర్ తెరకెక్కిస్తున్నారు.ఇందులో హీరోయిన్ గా కీర్తి సురేష్ ఎంపికైంది. విద్యావ్యవస్థలో కుంభకోణాన్ని బయట పెట్టే పాత్రలో కీర్తి కనిపించనుంది. జూన్ లోనే చిత్రీకరణకు రంగం సిద్దమవుతోంది. ఇదే నెలలో కీర్తి సీక్రెట్ గా ఉంచిన మరో ప్రాజెక్ట్ కూడా లాంచ్ అవుతుందని సమాచారం. మొత్తానికి అమ్మడికి తొలి సినిమాతో వైఫల్యం ఎదురైనా అవకాశాల పరంగా జోరందుకుంటుంది. ఇదే తరహాలో శ్రీలీల కూడా వరుస ఛాన్సులందుకుంటుంది.

తొలి సినిమా రిలీజ్ కు ముందే రెండు..మూడు ప్రాజెక్ట్ లు రెడీగా చేతిలో పెట్టుకుంది. బాలీవుడ్ మేకర్స్ కూడా ఈ మధ్య కాలంలో సౌత్ భామలకు పెద్ద పీట వేస్తున్నారు. ట్యాలెంటెడ్ బ్యూటీలకు అవకాశాలు కల్పించడానికి ముందుకొస్తున్నారు. మునుపటి పరిస్థితికి పూర్తి భిన్నమైన సన్నివేశం బాలీవుడ్ మార్కెట్ లో కనిపిస్తోందిప్పుడు.

## 'కింగ్‌డమ్' విడుదల వాయిదా..




తిన్ననూరి డైరెక్షన్‌లో తెరకెక్కుతున్న తాజా యాక్షన్ థ్రిల్లర్ చిత్రం 'కింగ్‌డమ్'. తాజాగా ఈ మూవీ విడుదల తేదీపై మేకర్స్ కీలక అప్‌డేట్ ఇచ్చారు. మే 30వ తారీఖున విడుదల కావాల్సిన ఈ సినిమా జులైకు వాయిదా పడింది. ఈమేరకు ఎక్స్ (గతంలో ట్విట్టర్) వేదికగా నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఒక ప్రకటన విడుదల చేసింది. మే 30వ తేదీ నుంచి జులై 4కు 'కింగ్‌డమ్'ను వాయిదా వేసిన విషయాన్ని ఈ రోజు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. "మా 'కింగ్‌డమ్'ను మే 30వ తేదీకే తీసుకు రావాలని ఎంతో ప్రయత్నించాం. కానీ, ఇటీవల దేశంలో ఊహించని ఘటనలు జరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రచారం చేయడం, ఈవెంట్స్ నిర్వహించడం సరికాదని వాయిదా వేశాం. జులై 4న చిత్రాన్ని విడుదల చేస్తాం" అని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పేర్కొంది. థియేటర్లలోకి 'కింగ్‌డమ్' ఆలస్యంగా వచ్చినా అభిమానులతో పాటు ప్రేక్షకుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని తెలిపింది. ఇక, ఇప్పటికే విడుదలైన ఈ మూవీ స్పెషల్ వీడియోకు మంచి స్పందన వచ్చిన విషయం తెలిసిందే. దాంతో సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. విజయ్ సరసన హీరోయిన్‌గా భాగ్యశ్రీ బోర్సే నటిస్తుండగా.. యువ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ బాణీలు అందిస్తున్నారు.